TGTEL/26/A4369

# వాస్తవ గమ్యం

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లాల్లో వాస్తవ గమ్యం దినపత్రికకు విలేకర్లు కావలెయును. ఆసక్తి కలిగిన వారు క్రింది ఈ నెంబరుని సంప్రదించండి : 9676160442, 9494034563



ప్రచురణ : మంచిర్యాల జిల్లా తెలంగాణ గురువారం- 15- అక్టోబర్ - 2026 సంపుటి:01 సంచిక :112 ఎడిటర్ : కొమ్ము రాజేష్ పేజిలు : 08, వెల. 2రూ/


## టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు.. రూ.130 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ



టీడీడీ కల్తీ నెయ్యి కేసులో ఈడీ కీలక నిర్ణయం తీసుకుంది.

దేవస్థానానికి కల్తీ నెయ్యి సరఫరా చేసిన బోలేబాబా, శ్రీ వైష్ణవి డెయిరీ సంస్థలకు చెందిన రూ.130 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది.

అమరావతి, అక్టోబర్ 14: తిరుమల తిరుపతి దేవస్థాన లడ్డూ ప్రసాద తయారీలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేవస్థానానికి కల్తీ నెయ్యిని సరఫరా చేసిన బోలేబాబా, వైష్ణవి డెయిరీ సంస్థలకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. టీటీడీకి రూ.234.5 కోట్ల విలువైన కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు దర్యాప్తులో వెల్లడైన నేపథ్యంలో భోలే బాబా, శ్రీ వైష్ణవి డెయిరీ, సుకృతి ఫుడ్స్‌కు చెందిన ఆస్తుల అటాచ్ చేసుకున్నట్లు ఈడీ తెలిపింది. ఈ సంస్థలు టెండర్లలో పాల్గొన్న ఫ్రంట్ డెయిరీల ద్వారా టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు గుర్తించామని ఈడీ వెల్లడించింది. నకిలీ కొనుగోళ్లు, అమ్మకాలతో లావాదేవీలను నిజమైనవిగా మిగతా..2లో

## మూడేళ్లలో రూ.1,64,431 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ



ఈ లెక్కలపై ఎలాంటి చర్చకైనా, సవాల్‌కైనా సిద్ధం

రాష్ట్రంలో రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు

జిల్లా వనరుల ఆధారంగా అభివృద్ధి ప్రణాళికలు

అచ్చంపేటను ప్రధాన జంక్షన్‌గా తీర్చిదిద్దుతాం

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

అచ్చంపేట, : రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందని కుటుంబం లేదని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. గత మూడేళ్లలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.1,64,431 కోట్లను నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ చేశామని వెల్లడించారు. ఈ లెక్కలపై ఎవరితోనైనా చర్చించేందుకు, ఎలాంటి సవాల్‌నైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. మిగతా..2లో

## యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం



- రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
- ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

హైదరాబాద్, అక్టోబర్14: రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు.

## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

# తెలంగాణను చేస్తామన్న సీఎం

రాష్ట్రాభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- దేశ జీడీపీలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచడమే లక్ష్యమని వెల్లడి
- హైదరాబాద్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్..
- కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలని వ్యాఖ్య



హైదరాబాద్: 2047వ సంవత్సరం నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈరోజు 'సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026'ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై తమ ప్రభుత్వ దార్శనికతను వివరించారు. ఈ భారీ లక్ష్య సాధనలో భాగంగా 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' సాధించాలన్న ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్ర ప్రగతి ప్రణాళికలు ఉన్నాయని, ఈ లక్ష్య సాధనకు కేంద్ర, రాష్ట్రాల సహకారం అవసరమని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని... మిగతా..2లో

## పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన

పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి




హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పోచారంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎంపీ ఈటల రాజేందర్, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. ప్రజా ప్రభుత్వం పార్టీల తేడా లేకుండా రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సమానం చూస్తుందని పొంగులేటి స్పష్టం చేశారు. మిగతా..2లో

## చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే స్థిరంగా ఉండాలి



- సరిహద్దుల్లో ఎటువంటి అశాంతి చెలరేగినా దానికి పర్యవసానాలు ఉంటాయని విదేశాంగ మంత్రి జైశంకర్ స్పష్టం చేశారు.
- రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ సరిహద్దు వద్ద శాంతితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు.

ఢిల్లీ : భారత్- చైనా మధ్య సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే 'వాస్తవాధీన రేఖ' వెంబడి పరిస్థితి స్థిరంగా ఉండాలని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు.

## నిరసనల రోజు రైళ్లు ఆపలేదు.. సుప్రీంకోర్టుకు తెలిపిన ఢిల్లీ మెట్రో

- మొత్తం 303 స్టేషన్లలో 57 మాత్రమే మూసివేసినట్లు వెల్లడి
- షెడ్యూల్ ప్రకారం 4,157 ట్రిప్పులు నడిపినట్లు స్పష్టం
- సేవల కోత వల్ల కాదని, నిరసనల కారణంగానే ప్రయాణికులు తగ్గారని వివరణ
- 85 శాతం నెట్‌వర్క్ యథావిధిగా పనిచేసిందని వెల్లడి



ఢిల్లీ : ప్రతిపక్షాలు, కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనల నేపథ్యంలో అక్టోబర్ 10న రైళ్ల సేవలను రద్దు చేయలేదని, ఎలాంటి సేవలల్లో ఎలాంటి కోత విధించలేదని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) స్పష్టం చేసింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కొన్ని మెట్రో స్టేషన్లను మూసివేసినప్పటికీ, మెట్రో కార్యకలాపాల పరిమాణంలో ఎలాంటి తగ్గింపు లేదని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో వివరించింది. ఎన్డీటీవీకి లభించిన ఈ రిప్లై కాపీ ప్రకారం, అక్టోబర్ 10న స్టాండర్డ్ శనివారం షెడ్యూల్ ప్రకారమే 271 రైళ్లను సేవల్లోకి ప్రవేశపెట్టామని డీఎంఆర్‌సీ తెలిపింది. నెట్‌వర్క్ అంతటా పూర్తిస్థాయిలో మిగతా..2లో

## దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది

- అక్టోబర్ 14 నుంచి 16 వరకు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్
- ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.



ఢిల్లీ : భారతదేశ సంగీతం, నృత్యం, సినిమాలు, వంటకాలు దేశాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాజాలతో అనుసంధానిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వీటి వల్ల దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోందని కొనియాడారు. చారిత్రక కట్టడాలను పరిరక్షించడంతో పాటు 'జ్ఞాన్ భారతం' కార్యక్రమం ద్వారా భారత పురాతన తాళపత్రాల వారసత్వాన్ని కూడా ప్రభుత్వం పరిరక్షిస్తోందని ఆయన తెలిపారు. అక్టోబర్ 14 నుంచి 16 వరకు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరుగుతున్న 'బృహత్తర భారత్: ప్రపంచవ్యాప్తంగా భారతదేశ సాంస్కృతిక సంబంధాలపై అంతర్జాతీయ సదస్సు'ను ఉద్దేశించి పంపిన సందేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## జనసేనలో చేరిన వంగవీటి రాధా.. విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?



- కండువా కప్పి ఆహ్వానించిన పవన్ కళ్యాణ్
- విజయవాడ మేయర్ రేసులో రాధా పేరు
- జనసేనలో చేరిన తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్
- విజయవాడలో 35 డివిజన్లు జనసేన కోరుతున్నట్లు సమాచారం
- కూటమి సీట్ల సర్దుబాటుపై కొనసాగుతున్న చర్చలు

## 2,721 ఉపాధ్యాయ పోస్టులతో

# నోటిఫికేషన్ విడుదల నారా లోకేశ్

- ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది.
- 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది.
- 2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్



అమరావతి : ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. 2,721 పోస్టులతో డీఎస్సీ-2026 ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఇందులో 350 ప్రత్యేక విద్య పోస్టులు ఉన్నాయని ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకూ మెరుగైన విద్య, వ్యక్తిగత శ్రద్ధ అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. కంప్యూటర్ ఆధారిత పరీక్ష : దరఖాస్తుల స్వీకరణ ఆన్‌లైన్‌లోనే ఉంటుందని కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తామని లోకేశ్ వెల్లడించారు. డీఎస్సీ సిలబస్‌ను ఇప్పటికే ˉవ్2ఎంఎ.ఖజూఎటంం.అఅ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని నవంబర్ 3 లోగా మిగతా..2లో

## జగన్ అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు నిర్ణయం

- జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.
- సీబీఐ కేసులతోపాటు ఈడీ కేసులనూ రోజువారీగా విచారించాలని సీబీఐ కోర్టు నిర్ణయం తీసుకుంది.
- రోజువారీ విచారణకు హాజరుకావాలని ఈడీ న్యాయవాదులకు సూచించింది.
- జగన్ అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం



అమరావతి : వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. జగన్ అక్రమాస్తుల కేసులో రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు నిర్ణయించింది. సీబీఐ కేసులతో పాటు ఈడీ కేసులనూ రోజువారీగా విచారణకు హాజరుకావాలని ఈడీ న్యాయవాదులకు సూచించింది. మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు నిర్ణయించింది. సీబీఐ కేసులతో పాటు ఈడీ కేసులనూ రోజువారీగా విచారణకు హాజరుకావాలని ఈడీ న్యాయవాదులకు సూచించింది. సీబీఐ కోర్టులో 9 ఈడీ ఛార్జిషీట్లు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. జగన్ సహా 70 మంది నిందితుల కేసుల విచారణపై కోర్టు దృష్టి సారించింది. జగన్‌పై కేసు 2004-2009 మధ్య, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మిగతా..2లో

telugu daily pepar TGTEL/26/A4369 వాస్తవ గమ్యం తెలుగు దినపత్రిక
గురువారం- 15- అక్టోబర్ - 2026

మొదటి పేజి తరువాయి

## 2,721 ఉపాధ్యాయ పోస్టులతో నోటిఫికేషన్ విడుదల నారా లోకేశ్

పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తామని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం : ఏటా డీఎస్సీ ప్రకటిస్తామని ఇచ్చిన హామీలో భాగంగా మంగళవారం రాత్రి డీఎస్సీ ప్రాథమిక (షార్ట్) నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్, పురపాలక పాఠశాలల్లో 2,111 ప్రత్యేక ఉపాధ్యాయ పోస్టులు 350, సొసైటీల్లో ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ, పీడీ, పీఈటీ పోస్టులు 260 కలిపి మొత్తం 2,721 ఉద్యోగాల భర్తీకి మూడు వేర్వేరు నోటిఫికేషన్లు విడుదల చేసింది. నవంబరు 3 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తారు. దరఖాస్తుల స్వీకరణకు ముందే పాఠశాల విద్యాశాఖ పూర్తి స్థాయి నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. ఇందులో ఖాళీలు, రిజర్వేషన్లు, అర్హతల పూర్తి వివరాలను ప్రకటిస్తుంది. సాధారణ పోస్టులతో పాటు ఈసారి ప్రత్యేక విద్య టీచర్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. మొదట ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉండగా స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతున్నందున రెండు రోజులు ముందుగానే ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.

## 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను చేస్తామన్న సీఎం

అభివృద్ధి విషయంలో కాదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం అనే త్రిముఖ వ్యూహాన్ని అమలు చేయనున్నట్లు వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఐటీ, సేవల కోసం 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ', ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్య తయారీ రంగం కోసం 'పెరీ-అర్బన్ రీజియన్ ఎకానమీ' మిగిలిన ప్రాంతాల్లో వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్ కోసం 'రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ' జోన్లను అభివృద్ధి చేస్తామన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతంగా ఉందని, దీన్ని 10 శాతానికి చేర్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. హైదరాబాద్‌కు 400 ఏళ్ల కాస్మోపాలిటన్ సంస్కృతిని గుర్తుచేస్తూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. యువత, మహిళలు పారిశ్రామిక రంగంలోకి ఎక్కువగా రావాలని పిలుపునిచ్చారు. సమఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతుండగా, ప్రారంభోత్సవంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం

అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశుగ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. జర్మనీ ప్రతినిధులతో డిజిటల్ వ్యవసాయ సాంకేతికతపై చర్చలు జరిపినట్లు వివరించారు. శాటిలైట్ డేటాతో నేలలోని పోషకాల లభ్యత అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒకేసారి 70 లక్షల మంది రైతులకు మట్టి పోషకాలపై సమాచారం అందించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలిపారు. ప్రతి 12 రోజులకు ఎరువుల వినియోగంపై సమగ్ర సమాచారం అందించే అవకాశం ఉందని అన్నారు. అధిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. సమతుల్య ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కొత్త సాంకేతికత కచ్చితత్వం, విశ్వసనీయతను శాస్త్రీయంగా పరిశీలించాల్సి ఉందని చెప్పారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాగు ఖర్చుల తగ్గింపునకు డిజిటల్ వ్యవసాయం ఉపయోగకరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, యాంత్రీకరణ, గోదాముల నిర్మాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.

## దేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయంగా గుర్తింపు పెరుగుతోంది

సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్ ప్రధాన మంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కూడా పాల్గొన్నారు. విదేశాల నుంచి పురాతన కళాఖండాలను తిరిగి భారత్‌కు తీసుకువచ్చే ప్రయత్నాలు కొత్త ఊపును అందుకున్నాయని తెలిపారు. అదే సమయంలో భారతదేశ సాంస్కృతిక వారసత్వానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పెరుగుతోందని మోదీ చెప్పారు. భారతదేశ సాంస్కృతిక వారసత్వం, సరిహద్దులకు అతీతంగా విస్తరించిన దాని నాగరికతా వారసత్వం అనే ఇతివృత్తంతో జరుగుతోంది. ఈ సదస్సును కేంద్ర సాంస్కృతిక శాఖ పరిధిలోని 'ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ది ఆర్ట్స్' నిర్వహిస్తోంది. ప్రపంచంతో భారతదేశానికి ఉన్న చారిత్రక, సమకాలీన సాంస్కృతిక సంబంధాలపై చర్చించేందుకు ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. దీనికి వివిధ దేశాల ప్రతినిధులు, రాయబారులు, పండితులు హాజరవుతున్నారు. అలాగే, రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంలో అప్పటి కలకత్తాలో 1926 అక్టోబర్ 14న భారతీయ పండితుల బృందం స్థాపించిన 'గ్రేటర్ ఇండియా సొసైటీ' (బృహత్తర భారత్ పరిషత్) శతజయంతి ఉత్సవాలకు కూడా ఇది వేదికైందని పేర్కొంది.

## నిరసనల రోజు రైళ్లు ఆపలేదు.. సుప్రీంకోర్టుకు తెలిపిన ఢిల్లీ మెట్రో

4,157 ట్రిప్పులు నడిపామని పేర్కొంది. మొత్తం 303 స్టేషన్లకు గాను, కేవలం 57 స్టేషన్లలో మాత్రమే ప్రయాణికుల ప్రవేశ, నిష్క్రమణలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వివరించింది. అంటే, 85 శాతం నెట్‌వర్క్ యథావిధిగా పనిచేసిందని స్పష్టం చేసింది. పరిమిత స్టేషన్లలోనే ఆంక్షలు విధించామని, ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించేందుకు మూసివేసిన స్టేషన్ల సమీపంలో ఇతర స్టేషన్లు తెరిచే ఉన్నాయని డీఎంఆర్సీ ఛైర్‌పర్సన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 45 ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లలో 14 స్టేషన్లలో సేవలు నిరంతరాయంగా కొనసాగాయని తెలిపారు. కోర్టు జోక్యం తర్వాత ప్రభావిత స్టేషన్ల సంఖ్యను పునఃసమీక్షించి తగ్గించినట్లు కూడా పేర్కొన్నారు. అక్టోబర్ 10న కేవలం 32 లక్షల మంది మాత్రమే మెట్రోలో ప్రయాణించారని, సాధారణంగా ప్రభుత్వ సెలవుదినమైన రెండో శనివారం నాడు ప్రయాణికుల సంఖ్య దాదాపు 58 లక్షలుగా ఉంటుందని డీఎంఆర్సీ తెలిపింది. నిరసనల కారణంగానే చాలా మంది ప్రయాణాలు మానుకున్నారని, అందుకే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిందని అభిప్రాయపడింది.

## టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక మలుపు.. రూ.130 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీ

చూపించినట్లు గుర్తించామని తెలిపింది. బ్యాంకు లావాదేవీల ద్వారా చెల్లింపులు చేసి, హవాలా మార్గంలో నగదు వెనక్కి మళ్లించారని భావిస్తోన్నట్లు అధికారులు తెలిపారు. సంస్థల ప్రమోటర్లు విపిన్ జైన్, కైలాష్ చంద్ర మంగ్లా, వారి కుటుంబ సభ్యుల ఆస్తులపైనా చర్యలు తీసుకుంటున్నట్లు వారు వెల్లడించారు.

## వృత్తివిద్యా కళాశాలలు పుట్టుకొచ్చాయి.

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు విస్తరించడంతో సామాజిక శాస్త్రాల బోధకులకు విస్తృత అవకాశాలు లభించాయి. అంతేకాకుండా సంక్షేమ కార్యక్రమాలు, ప్రజాసేవల విస్తరణతో సామాజిక, మానవీయ శాస్త్రాలకు డిమాండ్ పెరుగుతూ వచ్చింది. ఇంకోవైపు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసెర్చ్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫిలసాఫికల్ రీసెర్చ్ వంటి సంస్థల స్థాపన, సామాజిక పరిశోధనలు ఊపందుకున్నాయి. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ఇవన్నీ కీలకంగా మారడంతో సామాజిక శాస్త్రాలకు మంచి ప్రాధాన్యం లభించింది. దేశంలో 1990 దశకంలో వచ్చిన ఆర్థిక సంస్కరణల మూలాన ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, సరళీకరణ, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఏర్పడింది. పారిశ్రామికీకరణ, ఐటీ రంగం విస్తరణతో ఇంజినీరింగ్, సాంకేతిక నిపుణుల అవసరం పెరిగింది. దాంతో పెద్దసంఖ్యలో ఇంజినీరింగ్, అదే సమయంలో 'అవకాశాలు, సంపాదన కోసం చదువు' అనే ధోరణి ప్రబలడంతో సామాజిక శాస్త్రాలకు మునుపటి విలువ లేకుండా పోయింది. ఆధునికత మనిషికి అపారమైన సంపదనూ భౌతిక సుఖాలనూ అందించింది కానీ... భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో కళలు, సాహిత్యం, సామాజిక శాస్త్రాలకు ఎనలేని మన్నన దక్కేది. విద్యావేత్తలు, మేధావులు, యువత దేశ చరిత్ర, గత వైభవం గురించి లోతుగా తెలుసుకునేవారు. ముఖ్యంగా స్వతంత్ర భారతంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయ రంగాలు ఎలా ఉండాలనే చర్చలు జరిగేవి. వెరసి సామాజిక శాస్త్రాల అధ్యయనానికి విశేష ప్రాధాన్యం, గౌరవం ఏర్పడ్డాయి. కానీ, ఇప్పుడవి నామమాత్రమే అయ్యాయి. దాంతో మన చదువులు మానవీయ విలువలకు దూరమవుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో విజ్ఞానశాస్త్రం, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యం లభించినప్పటికీ- సామాజిక, మానవీయ శాస్త్రాలకు డిమాండ్ మాత్రం తగ్గలేదు. ముఖ్యంగా విదేశాంగ శాఖ, పరిపాలన, పోలీస్, సివిల్ సర్వీసుల్లో ఆకర్షణీయమైన ఉద్యోగ అవకాశాలు అందిరావడంతో ఉన్నతవిద్యలో సామాజిక శాస్త్రాల అధ్యయనానికి ప్రాధాన్యం ఏర్పడింది. పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర్దేశించిన అంశాల్లో చరిత్ర, రాజకీయశాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్రం, సామాజిక శాస్త్రం, మానవశాస్త్రం వంటి అంశాలను వృత్తివిద్యలను అభ్యసించినవారూ ఆప్షనల్స్‌గా ఎంచుకోవడం పరిపాటిగా మారింది. సమాజంలో అసహనం పెరిగిపోతూ, మానవీయ విలువలు క్షీణిస్తూ వస్తున్నాయి. ఒకప్పుడు నైతికతకు ప్రతీకగా నిలిచిన దేశ రాజకీయ వ్యవస్థ నేడు నేరాలు, బంధుప్రీతి, లంచగొండితనం, అవినీతి, హింస, దిశారాహిత్యం, అసమర్థత, అపారదర్శకత వంటి జాడ్యాలతో కునారిల్లుతోంది. ఇవన్నీ దేశ ప్రజాస్వామ్య పునాదులను బలహీనపరిచేవే. ఇలాంటి పరిస్థితుల్లో మహాత్మా గాంధీ, పండిట్ నెహ్రూ, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్, స్వామి వివేకానంద వంటి మహనీయుల తాత్విక, సామాజిక ఆలోచనలనూ, దార్శనికతను నేటి తరానికి తెలియజెప్పాల్సిన అవసరముంది. ఇది సామాజిక శాస్త్రాల అధ్యయనంతోనే సాధ్యమవుతుంది.

## జగన్ అక్రమాస్తుల కేసుల్లో కీలక పరిణామం - రోజువారీ విచారణకు సీబీఐ కోర్టు నిర్ణయం

మొదటి పేజి తరువాయి

హయాంలో జరిగిన వ్యవహారాలకు సంబంధించింది. జగన్ క్విడ్ ప్రోకోకు పాల్పడ్డారని దర్యాప్తు సంస్థలు ప్రధానంగా ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి భూములు, గనులు, నీరు, ప్రాజెక్టులు, లైసెన్సులు వంటి లబ్ధి పొందిన పారిశ్రామికవేత్తలు, కంపెనీలు ప్రతిఫలంగా జగన్‌కు చెందిన కంపెనీల్లో భారీ పెట్టుబడులు పెట్టారని అభియోగాలున్నాయి. 16 నెలలు చంచల్‌గూడ జైలులో : జగతి పబ్లికేషన్స్, సాక్షి పత్రిక, భారతి సిమెంట్స్, జననీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కార్మెల్ ఆసియా హోల్డింగ్స్ సండూర్ పవర్, హెటిరో కంపెనీల్లో షేర్లను వాస్తవ విలువ కంటే ఎన్నో రెట్లు ఎక్కువ ధరకు కొనుగోలు చేసి పెట్టుబడులు పెట్టారనే ఆరోపణలున్నాయి. ఈ కేసుల్లో 2012 మే 27న జగన్‌ను సీబీఐ అరెస్టు చేయగా 16 నెలలు చంచల్‌గూడ జైలులో ఉన్నారు. తర్వాత షరతులతో కూడిన బెయిల్‌పై విడుదలయ్యారు. 11



ఛార్జిషీట్లు, 120 మందికి పైగా నిందితులు : సీబీఐ మొత్తం 11 ఛార్జిషీట్లు దాఖలు చేసింది. వాటిలో 120 మందికి పైగా నిందితులు, 861 మంది సాక్షులు ఉన్నారు. ఈడీ కేసులు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. ఎందుకంటే డిశ్చార్జ్ పిటిషన్లు తేలలేదు. ఇవి తేలితేనే ట్రయల్ మొదలవుతుంది. సీబీఐ అఫిడవిట్ ప్రకారం, ట్రయల్ కోర్టులో 86, హైకోర్టులో 27, సుప్రీంకోర్టులో 12 పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. 12 ఏళ్లలో 8 మంది జడ్జిలు బదిలీ అయ్యారు. ప్రతిసారీ విచారణ మళ్లీ మొదటి నుంచి మొదలవుతోంది. అన్ని కేసుల్లోనూ జగన్ నిందితుడు కాబట్టి, అన్ని కేసుల్లో ఒకేసారి వాదనలు వినిపిస్తామని జగన్, విజయసాయి రెడ్డి కోరారు. దీంతో విచారణ మరింత ఆలస్యం అయింది. ఇప్పటివరకు ఏ కేసులోనూ తుది తీర్పు రాలేదు. ఇవన్నీ ఇంకా ఆరోపణల దశలోనే ఉన్నాయి. సీబీఐ కోర్టులో 9 ఈడీ ఛార్జిషీట్లు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. జగన్ సహా 70 మంది నిందితుల కేసుల విచారణపై జడ్జి× కోర్టు దృష్టి సారించింది. ఈ తరుణంలో సోమవారం నుంచి ఈడీ కేసులనూ సీబీఐ కోర్టు విచారించే అవకాశం ఉంది.

## పోచారంలో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన

మొదటి పేజి తరువాయి

ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే ఉన్నా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించడంలో ఎలాంటి వివక్షకు తావులేదని మంత్రి వెల్లడించారు.

మొదటి విడతలో లక్ష ఇళ్ల నిర్మాణం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్‌లో భూముల విలువ ఎకరాకు వందల కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ, పేదలు నివసించే ప్రాంతాల్లోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి పొంగులేటి అన్నారు. నగరంలో జీవనోపాధి పొందుతున్న పేదలను దూర ప్రాంతాలకు తరలించి వారి ఉపాధికి ఇబ్బందులు కలిగించే విధానానికి స్వస్తి పలుకుతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో మొదటి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని, 23 నియోజకవర్గాల్లో పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటికే ఆరు చోట్ల ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేశామని వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారిని గుర్తించి, అర్హతలను ధ్రువీకరించిన అనంతరం పారదర్శకంగా డ్రా నిర్వహించామని చెప్పారు. ఎంపికైన వారిలో స్థానికంగా నివసించే అర్హులనే నిర్ధారించి ఇళ్లు కేటాయిస్తున్నట్లు మంత్రి వివరించారు. "గజం రూ. 1 లక్ష నుంచి రూ.5 లక్షలు విలువ చేసే ప్రదేశాల్లో ఆ పేదవాడి కలలు నేరవేర్చాలని క్యూర్ ప్రాంతంలో మొదటి విడతలో లక్ష ఇళ్లు కట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్లకు చాలా తేడా ఉంది. కాంగ్రెస్ దగ్గర ఇళ్లు ఇవ్వడానికి డబ్బులు ఎక్కడివి అని విమర్శించినా ప్రతి సోమవారం రోజు ఇల్లు కట్టుకున్న ప్రతివారికి డబ్బులు ఇస్తాం. ఒక్క రూపాయి తీసుకోకుండా ప్రభుత్వమే ఫ్లాట్ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తోంది. ఫ్లాట్ పేపర్లు బ్యాంక్‌లో పెట్టి రుణం తీసుకొనే అవకాశం కల్పిస్తున్నాం" - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి

### ఇప్పటివరకు 2.20 లక్షలు ఇళ్ల నిర్మాణాలు పూర్తి

రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. త్వరలో రెండో విడత ఇందిరమ్మ టవర్స్ కోసం మరోసారి దరఖాస్తులు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో ఎంపికైన లబ్ధిదారులకు కేవలం కేటాయింపు పత్రాలు ఇచ్చి సరిపెట్టబోమని ఎలాంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులతో



ఇళ్లను రిజిస్ట్రేషన్ చేసి అందిస్తామని మంత్రి ప్రకటించారు.

### తదుపరి విడతలో కొత్త దరఖాస్తుదారులు

ప్రతి అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన భూమిలో వాటాను కూడా రిజిస్ట్రేషన్‌లో పొందుపరుస్తామని తెలిపారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను పూర్తి చేసి, వారికి తాళాలు అందించాలన్నదే తమ లక్ష్యమని మంత్రి వెల్లడించారు. తొలి విడతలో అవకాశం దక్కని అర్హులు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని, తదుపరి విడతల్లో కొత్త దరఖాస్తుదారులతో సహా అర్హులందరినీ పరిశీలిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంతో పాటు, ఆయా కాలనీల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని చెప్పారు.

## జనసేనలో చేరిన వంగవీటి రాధా.. విజయవాడ మేయర్ రేసులో ఉంటారా?

మొదటి పేజి తరువాయి

అమరావతి: మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ జనసేన పార్టీలో చేరారు. బుధవారం అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతికి చెందిన ప్రణీత్ ప్రమోద్ కూడా జనసేనలో చేరారు. ఈ పరిణామంతో విజయవాడ మేయర్ అభ్యర్థిగా రాధాకృష్ణ పేరు తెరపైకి వచ్చింది. విజయవాడ మేయర్ పదవికి రాధాకృష్ణ పోటీ చేసే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే, మేయర్ సీటును కూటమిలో జనసేనకు కేటాయిస్తారా? అన్నది ఇంకా స్పష్టం కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి రాధాకృష్ణ కృషి చేశారు. వైసీపీ నుంచి



బయటకు వచ్చిన తర్వాత టీడీపీతో కలిసి పనిచేస్తూ వచ్చారు. ఇప్పుడు జనసేనలో చేరడంతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై ఆసక్తి నెలకొంది. మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, జడ్పీ ఛైర్మన్ల పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రభుత్వం ఇప్పటికే గెజిట్‌లు విడుదల చేసింది. ఈ తరుణంలో రాధా చేరికకు ప్రాధాన్యం ఏర్పడింది. స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి నేతలు చర్చలు జరుపుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్, హరిప్రసాద్ సమావేశమయ్యారు. విజయవాడలోని 86 డివిజన్లలో 35 స్థానాలు తమకు కేటాయించాలని జనసేన కోరుతున్నట్లు సమాచారం. అయితే, 15 స్థానాలు ఇచ్చేందుకు టీడీపీ సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సీట్ల పంపకాలపై అధికారిక స్పష్టత రావాల్సి ఉంది.

## చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలంటే స్థిరంగా ఉండాలి

మొదటి పేజి తరువాయి

సరిహద్దుల్లో ఎటువంటి అశాంతి చెలరేగినా దానికి పర్యవసానాలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విస్తరణ సరిహద్దు వద్ద శాంతితోనే ముడిపడి ఉన్నాయని అభిప్రాయపడ్డారు. దిల్లీలో జరిగిన 'బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్'లో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "చైనాకు మేము చెప్పే విషయం ఒకటే 'మీరు ఇరు దేశాల మధ్య సాధారణ సంబంధాలను కోరుకున్నా, మిగిలిన సంబంధాలు ముందుకు సాగాలన్నా సరిహద్దు స్థిరంగా ఉండాలి. సరిహద్దు ప్రాంతాల్లో శాంతి అనేది చాలా స్పష్టమైన, సహజమైన విషయం'" అని ఆయన అన్నారు. 2024 నుంచి గ్రాజ వెంబడి పరిస్థితి చాలా వరకు అదుపులోకి వచ్చిందని, ఫలితంగా సంబంధాలు సాధారణ స్థితి వైపు పయనిస్తున్నాయని జైశంకర్ పేర్కొన్నారు. తూర్పు లద్దాఖ్‌లో నాలుగన్నర ఏళ్లకు పైగా కొనసాగిన సైనిక ప్రతిష్టంభన కారణంగా దెబ్బతిన్న సంబంధాలను సరిదిద్దడానికి గత కొన్ని నెలలుగా ఇరుపక్షాలు చర్యలు చేపట్టాయి. చివరకు ఇరు దేశాల మధ్య పలు దఫాల చర్చల అనంతరం ప్రతిష్టంభన 2024 చివరలో ముగిసింది. ఈ క్రమంలోనే సరిహద్దు సమస్యపై ఏదైనా 'ప్రారంభ దశ ఒప్పందం' కుదిరితే దేశంలో మరిన్ని చైనా పెట్టుబడులను భారత్ అనుమతిస్తుందా అన్న ప్రశ్నకు సమాధానంగా, వివిధ అవకాశాలను పరిశీలిస్తున్నామని జైశంకర్ స్థూలంగా చెప్పారు. "మేము ఇప్పుడు ఆ అవకాశాలను పరిశీలిస్తున్నాం. భవిష్యత్తులో పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి. అయితే, వ్యాపారం చేయడానికి ముందు సరిహద్దు సమస్యను తప్పనిసరిగా పరిష్కరించుకోవాలని మేము పట్టుబట్టడం లేదు. మేము పెద్ద నిబంధనలు లేదా కఠినమైన షరతులు పెట్టడం లేదు. మా అంచనాలు చాలా తక్కువగా ఉన్నాయి. కేవలం శాంతి, ప్రశాంతతను పాటించడం మాత్రమే కావాలి. సరిహద్దు సమస్య పరిష్కారం తప్ప మరేదానితోనూ ఈ 'ప్రారంభ దశ ఒప్పందాన్ని' నేను ముడిపెట్టను. వ్యాపారం లేదా మార్కెట్ యాక్సెస్ అంశాలకు సంబంధించి మేము అనుసరించే విధానాలు వేరుగా పరిగణిస్తాం."

**ఎస్. జైశంకర్, విదేశాంగ మంత్రి**

చైనాతో ఉన్న ఆర్థికపరమైన అంశాలపై కూడా విదేశాంగ మంత్రి జైశంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. "చైనాతో మాకు చాలా కీలకమైన ఆర్థిక సమస్యలు కూడా ఉన్నాయి. నేడు వాణిజ్య సమతుల్యతను పరిశీలిస్తే, అది పూర్తిగా చైనా వైపే మొగ్గు చూపి ఉంటోంది. ఈ అసమతుల్యత తీవ్రంగా ఒకే వైపునకే ఉంది. ప్రపంచంలోని ఇతర దేశాలతో అనేక రంగాల్లో మేము విజయవంతంగా వాణిజ్యం సాగిస్తున్నా, చైనాలో మాత్రం మాకు మార్కెట్ ప్రవేశం లభించలేదు. అక్కడ ఆయా రంగాల్లో మా వ్యాపార కార్యకలాపాలు విజయవంతం కాలేదు. మేము వారికి సమానమైన వాణిజ్య అవకాశాలను కల్పించినట్లుగా, చైనాలో మాకు అటువంటి సమాన అవకాశాలు లభించడం లేదని మేము భావిస్తున్నాం." అని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే 2020 నాటి గల్వాన్ లోయ ఘర్షణల గురించి కూడా జైశంకర్ ప్రస్తావించారు. అవి ఇరు దేశాల సంబంధాలపై ఎంత



తీవ్రమైన ఒత్తిడిని కలిగించాయో గుర్తు చేశారు. "1975 నుంచి 2020 వరకు అంటే దాదాపు 45 ఏళ్ల పాటు సరిహద్దులో ఎటువంటి రక్తపాతం జరగలేదు. చివరిసారిగా 1975లో ప్రాణనష్టం జరిగింది. ఆ తర్వాత కాలంలో భారత్- చైనా సంబంధాలు మెరుగుపడ్డాయి. అనంతరం 2020లో మేము కోవిడ్ లాక్‌డౌన్ పరిస్థితుల్లో ఉన్నప్పుడు సరిహద్దులో వరుస సమస్యలు తలెత్తాయి. చివరకు అవి ఘర్షణకు దారితీసి ఇరువైపులా పలువురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. మా దృష్టిలో ఇది 1975 నుంచి కొనసాగుతున్న పరిస్థితులకు పూర్తిగా భిన్నమైన పరిణామం. సరిహద్దు ప్రాంతాల్లో శాంతికి భంగం కలిగితే అది సంబంధాలపై ప్రభావం చూపుతుంది," అని జైశంకర్ అన్నారు. శాంతిని పునరుద్ధరించే వరకు తర్వాతి కొన్నేళ్లలో ఆ పరిణామాలు స్పష్టంగా కనిపించాయని జైశంకర్ పేర్కొన్నారు.

## మూడేళ్లలో రూ.1,64,431 కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి జమ

మొదటి పేజి తరువాయి

ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రతి రూపాయిని వారి అభివృద్ధి, సంక్షేమం కోసమే ప్రణాళికాబద్ధంగా ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో రూ.74.82 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. మన్ననూరులో 220/33 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు కేటాయించామని, జిల్లాల్లో అందుబాటులో ఉన్న సహజ వనరులు, నదులు, ఖనిజ సంపద, మానవ వనరుల ఆధారంగా ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగుతామని చెప్పారు. అచ్చంపేట ప్రాంతాన్ని ప్రధాన రవాణా కూడలిగా అభివృద్ధి చేయడంతోపాటు పర్యాటక రంగం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు.

### ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

రాష్ట్రంలో కోటి 15 లక్షల కుటుంబాలు ఉండగా కోటి ఆరు లక్షల కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనాలు అందుతున్నాయని భట్టి విక్రమార్క వివరించారు. పేదల ఆహార భద్రతకు ప్రాధాన్యమిస్తూ ప్రతి వ్యక్తికీ ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, దాదాపు కోటి ఆరు లక్షల కుటుంబాలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పిస్తున్నామని, 43 లక్షల కుటుంబాలకు చేయూత పింఛన్లు అందిస్తున్నామని, 71.40 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్‌లో రూ.6 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని తెలిపారు. రైతు భరోసా, పంట రుణ మాఫీ, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాల ద్వారా అర్హులైన ప్రజలకు ప్రయోజనాలు అందిస్తున్నామన్నారు. ఇప్పటివరకు సుమారు 76 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు. ఏడు లక్షల మంది పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. కేవలం ఈ నియోజకవర్గంలోనే 7,300 ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని, వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ ఇస్తున్నామని చెప్పారు. కళాశాలల్లో చదువుతున్న సుమారు 12 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా రోడ్డున పడకూడదనే ఉద్దేశంతో నవంబర్ 19న ఇందిరమ్మ జయంతి సందర్భంగా కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా ప్రతి కుటుంబానికీ వర్తించేలా ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని వెల్లడించారు.

### రహదారులకు రూ.90 వేల కోట్లు

రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో భారీగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రహదారుల నిర్మాణానికి రూ.90 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రీజినల్ రింగ్ రోడ్డు, మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, క్లస్టర్ డెవలప్‌మెంట్ వంటి ప్రాజెక్టులపై దృష్టి సారించామని వివరించారు. రాష్ట్ర అభివృద్ధిని హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా ప్రతి జిల్లాలో అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. నదులు, ఖనిజ సంపద, వ్యవసాయం, పర్యాటకం, మానవ వనరులను సమర్థంగా వినియోగించుకొని జిల్లాలవారీగా ఆర్థిక ప్రగతిని సాధిస్తామని స్పష్టం చేశారు.

### అచ్చంపేట అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

నియోజకవర్గంతో తనకు 1980 నుంచి విడదీయలేని అనుబంధం ఉందని భట్టి విక్రమార్క గుర్తు చేసుకున్నారు. తన సోదరుడు స్వర్గీయ మల్లు అనంతరాములు ఈ ప్రాంతం నుంచి పార్లమెంటుకు పోటీ చేసిన రోజుల నుంచి ఇక్కడి గ్రామాలతో తనకు పరిచయం ఉందని చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పటినుంచి ఈ ప్రాంతంలోని అనేక గ్రామాల్లో పర్యటించానని, ప్రజల సమస్యలను దగ్గరగా చూశానని తెలిపారు. గతంలో ఈ ప్రాంత ప్రజలు ప్రధానంగా విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు పడేవారని, ప్రస్తుతం విద్యుత్ శాఖ తన వద్ద ఉండటంతో సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నియోజకవర్గంలో ఇప్పటికే 1,219 కొత్త డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని, 403 కి.మీ మేర కొత్త విద్యుత్ పంపిణీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేశామని, 5 వేల కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని వివరించారు. ఈ పనుల కోసం ఇప్పటికే సుమారు రూ.75 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ప్రజలకు, రైతులకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. రాబోయే 50 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను బలోపేతం చేశామని వెల్లడించారు.

# సంపాదకీయం

## జ్ఞానేశ్ కుమార్.. రోజురోజుకీ భారం!

హనుమంతుడు తొలుత అశోక వనాన్ని ధ్వంసం చేశాడు. తర్వాత కింకరుల్ని హతమార్చాడు. జంబుమాలీ, మంత్రి కుమారులు, సేనాధిపతులూ కుప్పకూలిపోయారు. రావణుడి కుమారుడు అక్షకుమారుడినీ బండకేసి కొట్టి చంపాడు. చివరకు ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రం ప్రయోగించిన తరువాతే హనుమంతుడి ప్రతాపం తగ్గింది. గత రెండు, మూడు నెలలుగా దేశ రాజధానిలో చోటుచేసుకుంటున్న దృశ్యాలు చూస్తుంటే వాల్మీకి రామాయణంలోని సుందరకాండ ఘట్టాలు గుర్తుకు వస్తున్నాయి. జూలైఆగస్టు నెలల్లో ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని కాక్రోచ్ జనతా పార్టీ ఉక్కిరిబిక్కిరి చేసింది. అనేక ఎన్నికల యుద్ధాల్లో ఆరితేరిన ధర్మేంద్ర ప్రధాన్‌ను కేంద్ర మంత్రిమండలి నుంచి తొలగించడం మోదీకి అనివార్యమయింది. భారత ఎన్నికల సంఘం ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద మళ్లీ నిరసనకు పూనుకుంటామని సీజేపీ ప్రకటించేసరికి మోదీ సర్కార్ అప్రమత్తమైంది. రెండు రోజుల ముందే సరిహద్దు భద్రతా దళాలు, సాయుధ పోలీసు బలగాలు, కేంద్ర రిజర్వు పోలీసు బలగాలు, పారామిలటరీ దళాలు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ రంగంలోకి దిగాయి. దాదాపు 50వేల మంది భద్రతా సిబ్బందికి తోడుగా ప్రైవేట్ దళాలు కూడా చేరాయని అంచనా. అడుగడుగునా బారికేడ్లు. పోలీసులు లాఠీలు ఝుళిపించారు. రెండు, మూడు రోజుల పాటు న్యూఢిల్లీలో గాలి కూడా పూర్తిగా స్తంభించినట్లు కనపడింది. సీజేపీ నేతలు అభిజీత్ దీప్కే, సౌరవ్‌దాస్, అశుతోష్ రంకాలను విమానంలోనే అరెస్టు చేసి వేర్వేరు ప్రదేశాలకు తరలించారు. ఢిల్లీలోనే దాదాపు 10వేల మందిని అరెస్టు చేశారు. అనేకమంది ఆన్‌లైన్ వ్యాఖ్యాతలు, కార్యకర్తల్ని కస్టడీలోకి తీసుకున్నారు. అన్ని మెట్రో స్టేషన్లనూ మూసివేశారు. ఢిల్లీకి వచ్చే రైళ్లను రద్దు చేశారు. ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. అయినప్పటికీ కన్నాట్ పస్‌లోనూ, జంతర్ మంతర్ వద్దకు చొచ్చుకువచ్చిన యువతీ యువకులనూ నిర్బంధించారు. మీడియానూ వదలలేదు. బస్సుల నుంచి తప్పించుకుపోకుండా, వాటిలోనే ఇనుప చువ్వలతో లాకప్‌లను నిర్మించారు. దేశ రాజధానిలో యువతరంగం ఉవ్వెత్తున ఎగిస్తే ఏమి జరుగుతుందో అని ప్రభుత్వం భయపడినట్టు ఈ చర్యలతో స్పష్టమయింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టులో కూడా సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ కింద బ్యానర్లు కట్టారు. సుప్రీంకోర్టు ముందున్న లాయర్ల చాంబర్లలోకి ప్రవేశించి న్యాయవాదులను కూడా అరెస్టు చేశారు. సుప్రీంకోర్టు నుంచి మండీహౌస్‌కు ఊరేగింపుగా వెళుతున్న న్యాయవాదులను అరెస్టు చేసి, యమునా కాంప్లెక్స్‌కు తరలించారు. సీనియర్ న్యాయవాది దినేశ్ ద్వివేది వారిలో ఒకరు. ఎన్నికల కమిషన్ తరఫున వాదిస్తున్న రాకేశ్ ద్వివేదీకి ఆయన స్వయానా సోదరుడు. 'అసలు సుప్రీంకోర్టులోనూ, సుప్రీంకోర్టు ముందు నిషేధాజ్ఞలు విధించేందుకు మీ అనుమతి తీసుకున్నారా?' అని సీనియర్ న్యాయవాది గోపాల్‌శంకర్ నారాయణ్ అడిగిన ప్రశ్నకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఎలాంటి సమాధానమూ ఇవ్వలేదు. తనకూ ఈ నిషేధాజ్ఞల గురించి తెలియదని ప్రభుత్వ ప్రధాన న్యాయవాది సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అన్నారు. న్యాయవాదుల అరెస్ట్‌ను సుప్రీంకోర్టు, హైకోర్టు బార్ అసోసియేషన్లూ, అడ్వకేట్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ ఖండించాయి. చివరకు భారత ప్రధాన న్యాయమూర్తి జోక్యంతో న్యాయవాదులను విడుదల చేశారు. జమ్మూకశ్మీర్‌లో ఇంటర్నెట్, టెలీకమ్యూనికేషన్ సదుపాయాలను నిలిపివేయడం రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని అనురాధా బాసిన్ కేసులో జస్టిస్ రమణ బెంచ్ 2020లో ఇచ్చిన తీర్పును పలువురు న్యాయవాదులు ఉటంకించడంతో ఢిల్లీలో నిషేధాజ్ఞలు ఎత్తివేయాలని కేంద్రానికి సీజేఐ సూర్యకాంత్ చెప్పాల్సి వచ్చింది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామాపై ప్రారంభించిన ఉద్యమం వేడి సుప్రీంకోర్టుకు తగిలినట్లే కనపడుతోంది. ఎందుకంటే ఈ విషయంలో సరైన సమయంలో జోక్యం చేసుకోలేని నిస్సహాయతే సుప్రీంకోర్టును ఆత్మరక్షణలో పడేలా చేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 12న ఇండియా కూటమి సుప్రీంకోర్టు వరకు నిరసన ఊరేగింపును నిర్వహించింది. ప్రభుత్వం దాదాపు ప్రేక్షక పాత్ర వహించింది. కాంగ్రెస్ చెబుతున్న ప్రకారం... నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ దాదాపు రెండున్నర లక్షల మంది నాలుగు గంటల పాటు న్యూఢిల్లీలో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల కార్యకర్తలే కాకుండా, కాక్రోచ్ పార్టీ పిలుపునకు ప్రతిస్పందించిన విద్యార్థులు, యువజనులు, పౌర సమాజ సభ్యులూ పాల్గొనడంతో కన్నాట్ ప్లేస్ పరిసర ప్రాంతాలు జన సమ్మర్దంతో కిక్కిరిసిపోయాయి. మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ తన బలం యావత్తునూ పూర్తిగా కేంద్రీకరించడంతో వివిధ రాష్ట్రాల నుంచి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు వేల సంఖ్యలో ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీకి రాకపోతే అధిష్ఠానం ఆగ్రహానికి గురికావల్సి వస్తుందన్న భయం మొదటిసారి కాంగ్రెస్ నేతల్లో కనపడింది. సుప్రీంకోర్టుకు ఊరేగింపు ఒక నెపం మాత్రమేనని, మొత్తం పార్టీలో ఉద్యమ స్ఫూర్తిని, వీధి పోరాట తత్వాన్ని రగల్చడమే రాహుల్‌గాంధీ వ్యూహం అన్న విషయం విదితమయింది. పదవులు ఆశిస్తూ, పైరవీలే ధ్యేయంగా జీవిస్తున్న కాంగ్రెస్ నేతలు మొట్టమొదటిసారి చెమటోడ్చారు. పోలీసులతో రాహుల్, ప్రియాంక వాదిస్తూ, వారిని ప్రతిఘటిస్తూ, బారికేడ్లను దాటుతూ ముందుకు సాగుతుంటే కాంగ్రెస్ కార్యకర్తల్లో కదలిక రాకుండా ఎలా ఉంటుంది? ఒక రకంగా ఇది కాంగ్రెస్ నరనరాల్లో చైతన్యాన్ని రగిల్చిన క్షణం. ఈ నిప్పురవ్వను మరింతగా మండించేందుకే రాహుల్, ప్రియాంక సిద్ధపడుతున్నట్లు కనపడింది.

# బతుకమ్మ పండుగలో.. కనుమరుగవుతున్న జానపద సొబగులు!



ప్రకృతిని పరమాత్మగా భావించి, పూలనే దైవంగా పూజించే అద్భుతమైన సాంస్కృతిక వైభవం మన తెలంగాణ సొంతం. అందులోనూ బతుకమ్మ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదు.. అది ఈ గడ్డ అస్తిత్వం, శ్రమజీవుల ఆత్మగౌరవం, చెరువుల సంరక్షణ, ఆడబిడ్డల అనుబంధాల కలబోత. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పూల పండగలో పల్లెపల్లెనా ఒక వినూత్నమైన చైతన్యం వెల్లివిరుస్తుంది. అయితే, నేటి ఆధునిక సమాజంలో ఈ విశిష్టమైన సంస్కృ తి తన అసలు రూపాన్ని కోల్పోతోంది. నాడు పల్లె గుండెల్లోంచి ఉబికివచ్చిన బతుకమ్మ పాటలు, నేడు పట్టణాల వాణిజ్యీకరణ కోరల్లో చిక్కి విలవిలలాడుతున్నాయి.

### గాజుల సవ్వడి ఎక్కడ..?

ఒకప్పుడు బతుకమ్మ పండుగ అంటేనే ఆత్మీయతల సమ్మేళనం. గౌరమ్మను మధ్యలో ఉంచి, చుట్టూ చేరిన ఆడపడుచులు లయబద్ధంగా వేసే అడుగులు, వారి చేతుల గాజుల సవ్వడి, అందరూ కలిసి కొట్టే చప్పట్ల శబ్దమే ఆ పండుగకు అసలైన సంగీతం. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..' అంటూ సాగే పాటల్లో ఒక లయ, ఒక రాగం, గుండెలను హత్తుకునే ఒక సహజ సిద్ధమైన మ్యూజిక్ ఉండేది. ఆ చప్పట్ల శబ్దం వెనుక సమాజంలోని ఐక్యత వినిపించేది. ఆ గాజుల సవ్వడి వెనుక తోబుట్టువుల అనురాగం ప్రతిధ్వనించేది. కానీ నేడు ఆ ప్రాకృతిక సంగీతం పూర్తిగా కనుమరుగైపోతోంది.

### డీజేల హోరు.. బతుకమ్మ ఉనికికే ముప్పు!

నేడు బతుకమ్మ వేదికల వద్దకు వెళ్తే వినిపిస్తున్నది అమ్మలక్కల ఆత్మీయ గొంతుకలు కావు.. చెవులు చిల్లులు పడేలా వినిపించే డీజేల చప్పుళ్ళు.. సంప్రదాయ పాటల స్థానంలో అర్థంపర్థం లేని సినిమా రికార్డింగ్ డాన్సుల పాటలు, ఫాస్ట్ బీట్ డీజే మిక్సులు వచ్చి చేరాయి.. మైకుల హోరులో అసలైన బతుకమ్మ ఆత్మ కొట్టుకుపోతోంది. ఒక సంస్కృతిని సజీవంగా ఉంచేది దాని వెనుక ఉన్న మౌఖిక సాహిత్యం. కానీ నేటి తరం యువతకు ఆ పాత పాటలు రావడం లేదు, పాడే ఓపికా ఉండటం లేదు. పెన్ డ్రైవ్‌లలో, స్మార్ట్‌ఫోన్‌లలో డీజే బటన్ నొక్కితే చాలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.. ధ్వని కాలుష్యాన్ని పెంచే ఈ డీజేల హోరులో తెలంగాణ సంస్కృతి సన్నని గాత్రం నలిగిపోతోంది.

### బతుకమ్మ వెనుక దాండియా ఆటా?

ప్రస్తుతం తెలంగాణలో కనిపిస్తున్న అత్యంత విచారకరమైన పరిణామం బతుకమ్మ పండుగలో దాండియా ఆటలు ఆడటం. గుజరాతీ సంస్కృతికి చెందిన నవరాత్రి నృత్యమైన దాండియాను తీసుకొచ్చి, మన బతుకమ్మ వేదికల మీద రుద్దడం ఏ రకమైన ఆధునికత? బతుకమ్మ చుట్టూ తిరుగుతూ, వంగి లేస్తూ, లయబద్ధంగా చప్పట్లు కొట్టే విశిష్ట నృత్య శైలి తెలంగాణ సొంతం. ఆ నృత్యంలో ఒక శారీరక వ్యాయామం, ఒక గ్రేస్, ఒక ఆత్మీయత ఉంటాయి.. దాన్ని వదిలేసి, చేతిలో కర్రలు పట్టుకుని దాండియా ఆడటం ద్వారా మనం మన అస్తిత్వాన్ని మనమే కాలరాసుకుంటున్నాం. పండుగ స్వరూపాన్నే మార్చేసే ఇలాంటి ధోరణులు సమాజానికి క్షేమకరం కాదు.

### పెద్దలను అడిగి తెలుసుకోండి!

ఇప్పటికైనా మించిపోయింది లేదు. నా తెలంగాణ ఆడపడుచులు, ము ఖ్యంగా నేటి తరం యువతులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించాలి. బతుకమ్మ పండుగ అసలైన విశిష్టత ఏమిటో, నాడు ఎలా జరుపుకునేవారో మీ ఇంట్లో ఉన్న అమ్మమ్మలను, నాన్నమ్మలను, పెద్దవాళ్ళను అడిగి తెలుసుకోండి. గుణబాణాలు నేర్చుకోండి. ఏ పూలతో బతుకమ్మ ను పేర్చాలో, ఏ ఏ రోజు ఏ నైవేద్యం (సద్దులు) సమర్పించాలో, ఏ ఏ పాటలు పాడాలో వారిని అడిగి మరీ పద్ధతిగా తెలుసుకోవాల్సిన బాధ్యత నేటి తరంపై ఉంది. మన పెద్దల అనుభవంలో ఉన్న ఆ సాంస్కృతిక నిధిని మనం అందుకోవాలి. కేవలం రీల్స్ కోసమో, ఇన్‌స్టాగ్రామ్ ఫోటోల కోసమో పండుగలను వాడుకోవడం మానేసి, పండుగలోని అంతరార్థాన్ని గ్రహించాలి.

### దాండియా సంస్కృతిని విడనాడదాం!

ఆధునికత పేరుతో వస్తున్న విపరీత పోకడలను మనం తిప్పికొట్టాలి.. తెలంగాణ గడ్డపై బతుకమ్మ మాత్రమే వెలగాలి కానీ పరాయి దాండియా ఆటలు కాదు. ఈ దాండియా సంస్కృతిని, కర్ణ కఠోరమైన డీజే చప్పుళ్ళను తక్షణమే విడనాడాలి. సహజమైన చప్పట్లతో, గాజుల గలగలలతో, మధురమైన జానపద గొంతుకలతో మన వీధులు మార్మోగాలి. ప్రకృతిని ప్రేమించే ఈ అద్భుత పండుగను దాని సహజ సిద్ధమైన పవిత్రతతోనే ఉంచు దాం. మన అస్తిత్వాన్ని కాపాడుకోవడం అంటే మనల్ని మనం కాపాడుకోవడమే. ఇప్పటికైనా తెలంగాణ సమాజం మేల్కొని, బతుకమ్మ పండుగను దాని అసలు సిసలైన తెలంగాణ పద్ధతిలోనే జరుపుకోవాలని, పరాయి సంస్కృ తుల వ్యామోహం నుంచి బయటపడాలని ఆశిద్దాం. మన మూలాలను కాపాడుకుంటూ, మన సంస్కృతిని సగ ర్వంగా ముమ్ముందుకు తీసుకెళ్దాం!

# తుపాకీ నుంచి కీబోర్డ్ వరకు.. మారిన యువత పోరాటం!



ప్రతి తరంలోనూ సమాజంలోని అసమానతలను, అన్యాయాలను ప్రశ్నించే యువత ఉంటారు. 1960, 70వ దశకాల్లో నాటి వ్యవస్థపై తిరుగుబాటు చేసిన యువత నక్సలైట్ ఉద్యమం వైపు అడుగులు వేస్తే.. నేటి డిజిటల్ యుగంలో యువత సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను బలంగా వినిపిస్తోంది. పోరాట పద్ధతులు, ప్రాధాన్యతలు మారినా.. అన్యాయాన్ని ప్రశ్నించాలనే తత్వం మాత్రం తరాల మధ్య కొనసాగుతూనే ఉంది. విభిన్న కాలాలు, విభిన్న పద్ధతులకు చెందిన ఈ రెండు తరాల మధ్య సమాజం పట్ల ఉన్న దృక్పథాన్ని పరిశీలిస్తే కొన్ని ఆసక్తికరమైన సారూప్యతలు, అలాగే స్పష్టమైన తేడాలు కనిపిస్తాయి. పోటీ ప్రపంచంలో యువత ఆలోచనా విధానం, వారి కెరీర్ లక్ష్యాలు , ప్రాధాన్యతలలో వస్తున్న కీలక మార్పులను ఎడ్-టెక్ సంస్థ ఎమెరిటస్ తాజా అధ్యయనంలో వెల్లడించింది.

ఇండియాస్ జెన్-జీ అవుట్‌లుక్ ప్రకారం..

భారత్‌లోని ప్రధాన మెట్రో నగరాల్లో 15 నుండి 28 ఏళ్ల మధ్య వయస్సు గల 1,010 మంది జెన్ జీ నిపుణులపై నిర్వహించిన సర్వే ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. 'ఇండియాస్ జెన్‌జీ అవుట్‌లుక్ 2026' పేరుతో విడుదలైన ఈ నివేదిక ప్రకారం, యువత కేవలం హోదా, అధిక వేతనాలకే పరిమితం కాకుండా, తమ వ్యక్తిగత జీవితానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమైంది. ఇక రూపం మారినా, పద్ధతి మారినా.. వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించే తత్వంలో ఈ రెండు తరాల మధ్య ఒక అదృశ్య బంధం ఉంది. నాటి నక్సలైట్ల ప్రశ్నించేతత్వమే... నేటి జెన్ జీ పోరా టం" అనే భావన సమకాలీన సామాజిక, రాజకీయ విశ్లేషణల్లో తరచూ చర్చకు వచ్చే ఒక ఆసక్తికరమైన పోలిక.

ఈ రెండు తరాల పోరాటాల సారూప్యతలు..

నాటి నక్సలైట్లు అప్పటి భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థలపై, సామాజిక అసమానతలపై తిరగబడ్డారు. నేటి జెన్ జీ కూడా ప్రస్తుత కార్పొరేట్ శ్రమ దోపిడీ, నిరుద్యోగం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలపై గళమెత్తుతున్నారు. ఇక రెండు తరాల్లోనూ సమాజంలో విప్లవాత్మక మార్పు రావాలనే బలమైన ఆకాంక్ష కనిపిస్తుంది. అలాగే అధికారాన్ని, అన్యాయాన్ని, పాలకుల నిర్ణయాలను ప్రశ్నించడంలో వెనకాడకపోవడం ఇరు తరాల ఉమ్మడి లక్షణం. అలాగే నాటి నక్సలైట్ ఉద్యమాల్లోని యువత భూస్వామ్య వ్యవస్థను, పేదరికాన్ని, ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. సమాజంలో మార్పు కోసం తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టారు. నేటి జెన్ జీ యువత పర్యావరణ మార్పులు, మానవ హక్కులు, లింగ సమానత్వం, మానసిక ఆరోగ్యం, నిరుద్యోగం వంటి అంశాలపై పాలకులను, కార్పొరేట్ శక్తులను నిలదీస్తున్నారు.

తుపాకీ నుండి కీబోర్డ్ వరకు..

నాటి పోరాటం సాయుధ పోరాటంగా సాగింది. అడవులను వేదికగా చేసుకుని, తుపాకులు పట్టి, శత్రువుతో ప్రత్యక్షంగా తలపడ్డారు. నేటి జెన్-జీ పోరాటానికి భౌతిక ఆయుధాలు అవసరం లేదు. వారి ఆయుధాలు ఇంటర్నెట్, సోషల్ మీడియా. 'హ్యాష్ట్యాగ్' (౾) ఉద్యమాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా క్షణాల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించగల శక్తి వీరికి ఉంది. అడవుల నుంచి కాకుండా, తమ గదుల నుంచే వీరు డిజిటల్ విప్లవాన్ని నడుపుతున్నారు.. నాటి నక్సలైట్ ఉద్యమం మార్క్సిజం-లెనినిజం-మావోయిజం వంటి బలమైన సిద్ధాంతాల పునాదులపై నిర్మితమైంది. క్రమశిక్షణ, రహస్య జీవితం, ఒకే నాయకత్వం వంటివి ఉండేవి. నేటి జెన్-జీ పోరాటాలకు ఒకే నిర్దిష్ట సిద్ధాంతం లేదా ఒకే నాయకుడు ఉండరు.. ఇది వికేంద్రీకృత పోరాటం. ఎవరికి వారు స్వతంత్రంగా ఆలోచిస్తారు. ఒక అంశంపై స్పందిస్తూనే, మరో సామాజిక అంశంపై కూడా అంతే వేగంగా పోరాడతారు.

లక్ష్యం ఒక్కటే!

నాటి మావోయిస్టులు అణగారిన వర్గాల విముక్తి కోసం, భూమి కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడితే.. జెన్ జీ యువత స్వేచ్ఛ, సమానత్వం, పారదర్శకత కోసం పోరాడుతున్నారు. ఇద్దరి లక్ష్యం కూడా సమాజంలో సమానత్వాన్ని సాధించడమే. జెన్-జీ అనేది కేవలం ఒక వయస్సు సమూహం కాదు, అది ఒక మారుతున్న కాలానికి ప్రతిరూ పం. వారి పదజాలం వింతగా ఉన్నా, వారి ఆలోచనలు పాతబడిన సమాజానికి కొత్త వెలుగును ఇస్తున్నాయి.. కృత్రి మ మేధ యుగంలో ప్రపంచాన్ని నడిపించేది వీరే. వారిని విమర్శించేకంటే, వారి వేగాన్ని అర్థం చేసుకుని వారితో కలిసి ప్రయాణించడమే నేటి ప్రపంచానికి అవసరం.

నైపుణ్యాల పెంపుపై దృష్టి!

గతంలో కెరీర్‌లో ఉన్నత హోదాలు, సీఈఓ వంటి పదవులు సాధించడమే విజయంగా భావించేవారు.. కానీ, నేటి జెన్ జీ యువతలో 74% మంది ఉన్నత హోదాల కంటే పనిజీవిత సమతుల్యతకే ప్రాధాన్యత ఇస్తున్నారు. ఏఐ ఆధారిత ఉద్యోగ మార్కెట్‌లో కొత్త నైపుణ్యాలు నేర్చు కోవాలనే ఒత్తిడితో అలసిపోతున్నామని 60% మంది చెబితే, నైపుణ్యాల పెంపుతోనే పోటీలో నిలవగలమని 75% మంది విశ్వసిస్తున్నారు. కేవలం డిగ్రీతోనే ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించలేమని 65% మంది భావిస్తుండగా, తమ కెరీర్ పర్యావరణానికి మేలు చేయాలని 79% మంది కోరుకుంటున్నారు. అంటే, నేటి యువతకు అధిక వేత నాలు, హోదాలతో పాటు వ్యక్తిగత సంతృప్తి, జీవిత లక్ష్యం, పర్యావరణ బాధ్యత కూడా ముఖ్యమవుతున్నాయి.

సమాజం జీవంతో ఉందనడానికి..

సమాజంలో మార్పు కాలంతో పాటు టెక్నాలజీతో మారుతుంది. కాలం మారింది, టెక్నాలజీ పెరిగింది, పోరా డే పద్ధతులూ మారాయి. నాటి నక్సలైట్లు అడవి బాట పడి తే, నేటి జెన్ జీ యువత డిజిటల్ వేదికలపై సరిహద్దులు లేని పోరాటం చేస్తున్నారు. అయితే నేటి యువత పోరాటం కేవలం వ్యవస్థలో మార్పు కోసమే కాదు.. తమ జీవితంపై తమకే నిర్ణయాధికారం ఉండాలనే ఆకాంక్షకు కూడా ప్రతి బింబం. శైలి ఏదైనా, అన్యాయాన్ని చూసి సహించని ఆ "తిరుగుబాటు రక్తం" నాటి నక్సలైట్ల నుంచి నేటి జెన్ జీ వరకు ప్రవహిస్తూనే ఉంది. ఎందుకంటే, కాలాన్ని మార్చేది కేవలం సాంకేతికత కాదు.. ఆ కాలాన్ని ప్రశ్నించే యువత ఆలోచన! సమాజం జీవంతో ఉందనడానికి ఈ తరాల పోరాటాలే నిదర్శనం.

# సాగు ఆగమాగం





ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచినం. నాణ్యమైన విత్తనాలు, మేలైన ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు, సత్వరమే పూర్తయిన ప్రాజెక్టుల నుంచి దండిగా సాగునీరు, పంట పెట్టుబడి, రైతు బీమా ఇలా తీరొక్క చేయూతతో సాగు బాగుపడింది. కానీ మాయదారి కాంగ్రెస్ కల్లబొల్లి హామీలతో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సాగుబడి గ్రాఫ్ పడిపోయింది. రాష్ట్రంలో పాలకులు ప్రాజెక్టులను పండబెట్టి, పొలాలను ఎడబెట్టారు. ఇక్కడ రైతులు గొడగొడ విలపిస్తుంటే కాంగ్రెస్ నేతలు ఢిల్లీ వీధుల్లో వీరంగం వేసేందుకు ఉరుక్కుంట పోయారు. బీఆర్ఎస్ హయాంలో మూడో పంటకు రైతుబంధు ఎందుకు ఇవ్వాలని గొంతులు చించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు రెండో పంటనే వేయొద్దని రైతులకు పిలుపునిస్తున్నారు. సాగునీళ్లు లేవు కనుక యాసంగిలో వరిపంట వేయొద్దని ఉచిత సలహాలు ఇస్తున్నారు. సాగునీటి కష్టాలకు కరెంటు కోతలు కూడా తోడు కావడంతో రైతులు తల్లడిల్లిపో తున్నారు. కండ్లముందే ఎండుతున్న పొలాలను కాపాడుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. దిగుబడి అడుగంటి, పెట్టుబడి మట్టిపాలయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎరువులు, విత్తనాలు అడిగితే రైతుల రక్తం కండ్ల జూసిన కాంగ్రెస్ సర్కార్, నీళ్లు, కరెంటు కోసం రైతులు వీధుల్లోకి వచ్చి ఆందోళన చేస్తుంటే నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి దారుణంగా వేధిస్తున్నది. అటు సర్కార్ పెద్దలేమో తగుదునమ్మా అంటూ ఢిల్లీలో నిరసన హక్కు గొప్పతనం గురించి శ్రీరంగనీతులు చెప్తున్నారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సమయంలో తెలంగాణలో సాధారణం కంటే సుమారు 17 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని ఈ నెల 11న వెలువడిన నివేదిక పేర్కొన్నది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 18 జిల్లాలు లోటు వర్షపాతాన్ని ఎదుర్కొంటున్నాయి. సుమారు 215 నుంచి 235 మండలాల్లో కరువు తరహా పరిస్థితులు నెలకొన్నట్టు వివిధ అంచనాలు సూ చిస్తున్నాయి. 21,500కు పైగా చెరువుల్లో దాదాపు 17,700 తటాకాల్లో నిల్వలు సగం కంటే తక్కువగా ఉన్నట్టు నివేదికలు వెల్లడించాయి. ఇవి వ్యవసాయానికి మాత్రమే కాదు, తాగునీటి అవసరాలకు కూడా నీరు లేదని ఆందోళన కలిగించే పరిణామాలు ఏర్పడ్డాయి. పరిస్థితి ఇలాగే ఉంటే పిడుక్కీ, బియ్యానికీ ఒక్కటే మంత్రం అన్నట్టు సాగు సమస్యలన్నిటినీ ఎల్ నినో ఖాతాలో వేసి కాంగ్రెస్ సర్కార్ తప్పించుకోవాలని చూస్తున్నది. వాతావరణ మార్పులు, ఎల్ నినో కరువు వంటి అంశాలు ప్రభుత్వ నియంత్రణలో ఉండకపోవచ్చు. కానీ వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించడం మాత్రం ప్రభుత్వ బాధ్య త. అయినా రాష్ట్ర సర్కార్ ఇటు కరెంటు సరఫరా గురించి గానీ, అటు సాగునీటిని ఒడిసిపట్టడం మీద గానీ ఏమాత్రం శ్రద్ధ పెట్టలేదు. గత ఆగస్టులోనే కరెంటు లోటు ఏర్పడింది. ఆ నేపథ్యంలోనే కేంద్రం రాష్ట్రాన్ని హెచ్చరించింది. కానీ మూడు నెలలు గడుస్తున్నప్పటికీ ఎలాంటి చర్యలూ చేపట్టకపోవడంతో పరిస్థితి రోజురోజుకూ విషమిస్తున్నది. ఇక తెలంగాణ జలప్రదాయిని కాళేశ్వరాన్ని కాంగ్రెస్ పాలకులు కేసీఆర్ మీద అక్కసుతో దాదాపు మూడేండ్లుగా పడావు పెట్టారు. గోదావరి, కృష్ణా జలాలను పొరుగు రాష్ట్రాల కు విడిచిపెట్టే దివాళాకోరు విధానాలతో నీటిపారుదల రంగం అస్తవ్యస్తమైపోయింది. ఓవైపు కరువు వేగంగా తరుముకు వస్తున్నప్పటికీ కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతులపై కాలయాపన చేస్తూ రాష్ట్రాన్ని సర్కార్ సంక్షోభంలోకి నెట్టివేస్తున్నది. సాగునీళ్ల మాట దేవుడెరుగు, కనీసం తాగునీరు కూడా అందించలేని పరిస్థితులు ఎదురవుతున్నాయి. చేతగాని, చేవలేని కాంగ్రెస్ పాలనలో మళ్లీ 'సేతానమేడుందిరా' అని పాడుకునే రోజులు దాపురిస్తున్నట్టే కనిపిస్తున్నది.

# ఓటర్ నమోదుకు 15 ,16 తేదీలలో పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు...

(యస్.పి. మల్లికార్జున సాగర్)

కొల్లాపూర్, , : ఓటరు జాబితా లో మిగిలి పోయిన మరియు మొదటి సారిగా ఓటరు గా నమోదు చేసుకునే యువ ఓటర్ల కోసం ఫారం-6 లో దరఖాస్తులు స్వీకరించేందుకు 15- 16 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం లో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కొల్లాపూర్ మున్సిపాలిటీ ఏఈఆర్ఓ తెలియజేశారు. కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాలలో నిర్వహించే ఈ ప్రత్యేక శిబిరాల నిర్వహణ కార్యక్రమాన్ని బిఎల్ఓ, సూపెర్వైసర్ ల ఆధ్వర్యం లో ఇస్తున్నట్లు ఏ ఈ ఆర్ ఓ తెలియజేశారు. "ప్రతి అర్హత కలిగిన ఓటరు ఓటరు జాబితాలో నమోదు కావాలి మరియు అనర్హులైన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉండకూడదు" అనే లక్ష్యం తో భారత ఎన్నికల సంఘం కట్టుబడి ఉంది అని ఆయన అన్నారు. ప్రస్తుతం ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు నమోదు కాని వ్యక్తులు, అనగా ఓటరు జాబితాలో పేరు నమోదు కాకుండా మిగిలిపోయిన వారు మొదటిసారిగా ఓటరుగా నమోదు చేసుకునే యువ ఓటర్లు.వారు సంబంధిత నియమిత కేంద్రాలను సందర్శించి, ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవడానికి ఫారం-6లో దరఖాస్తు చేసుకోవచ్చు అని ఏ ఈ ఆర్ ఓ తెలియజేశారు. సంబంధిత బి ఎల్ ఓ లు (బూత్ స్థాయి అధికారులు) సూపర్వైసర్ లు తప్పనిసరిగా ఈ శిబిరాల్లో హాజరై ఉండాలి అని, అలాగే సంబంధిత బి ఎల్ ఎ లు (బూత్ స్థాయి ఏజెంట్లు) కూడా పై పేర్కొన్న తేదీలలో నియమిత కేంద్రాల్లో హాజరై ఉండాలని కొల్లాపూర్ మున్సిపాలిటీ ఏఈఆర్ఓ ఆదేశించారు.

# బస్సు స్టాప్ ఎక్కడ? ప్రజల ఇబ్బందులు పట్టించుకునే వారెవరు?

ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. అమీన్‌పూర్‌లింగంపల్లి ప్రజల అవస్థలు!

అధికారులకు కనిపించని ప్రజల కష్టాలు.. ప్రజాప్రతినిధులకు వినిపించని ప్రయాణికుల గోడు!



అమిన్ పూర్ , : అమీన్‌పూర్, లింగంపల్లి:లి నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది.. జనాభా పెరుగుతోంది.. వాహనాల రద్దీ పెరుగుతోంది.. కానీ ప్రజలకు కనీస బస్సు స్టాప్ సౌకర్యం కల్పించడంలో మాత్రం సంబంధిత అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు? అమీన్‌పూర్‌లింగంపల్లి ప్రజలు బస్సుల కోసం ఎదురుచూసే ప్రయాణికులకు సరైన బస్సు స్టాప్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండలో నిలబడాలా? వానలో తడవాలా? బస్సు కోసం రోడ్డుపై నిరీక్షిస్తూ ప్రజలు పడుతున్న అవస్థలకు బాధ్యులెవరు? బస్సు ఎక్కే సమయంలో, దిగే సమయంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు ఎప్పటివరకు పట్టించుకోనట్లు వ్యవహరిస్తారు? ప్రతిరోజూ ఉద్యోగాలకు వెళ్లే కార్మికులు, ప్రైవేట్ ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు బస్సుల కోసం రోడ్డుపైనే నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంటే.. ప్రజా రవాణా సౌకర్యాల కల్పన ఎక్కడివరకు వచ్చింది? ప్రజల నుంచి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వ వ్యవస్థలు, ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించే విషయంలో ఎందుకు వెనుకబడుతున్నాయి?

### ప్రజలకు బస్సులు అవసరం లేదా? ప్రయాణికులకు నీడనిచ్చే బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడం అంత కష్టమా?

అమీన్‌పూర్‌లింగంపల్లి ప్రాంతాల ప్రజల ప్రయాణ కష్టాలను సంబంధిత ఆర్టీసీ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా గుర్తించాలి. ప్రయాణికుల రద్దీని పరిశీలించి, అవసరమైన చోట్ల బస్సు స్టాప్ బోర్డులు, షెల్టర్లు, వర్షం మరియు ఎండ నుంచి రక్షణ కల్పించే సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ప్రజలు అడుగుతున్న ప్రశ్న ఒక్కటే లిబస్సు స్టాప్ ఏర్పాటు చేయడానికి ఇంకెంతకాలం వేచి చూడాలి? అధికారుల స్పందన కోసం ప్రజలు ఇంకా ఎన్ని రోజులు ఎండలో మాడుతూ, వానలో తడుస్తూ ఉండాలి? ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు ఇప్పటికైనా స్పందించి, అమీన్‌పూర్‌లింగంపల్లి ప్రయాణికుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలి అని ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీ "గజలక్ష్మి దేవత" గా భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాదేవి....

(యస్.పి. మల్లికార్జున సాగర్).




కొల్లాపూర్, : దేవి శరన్నవరాత్రుల మహోత్సవం లో భాగం గా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణ లో వెలసిన శ్రీ దుర్గాదేవి మాత నాలుగవ రోజు బుధవారం భక్తులకు శ్రీ గజలక్ష్మి దేవత రూపం లో దర్శనమిచ్చారు. కొల్లాపూర్ పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో దేవి శరన్నవరాత్రుల మహోత్సవం లో భాగం గా బుధవారం రోజు అమరవాది చంద్రశేఖర్ శెట్టి ఆయన సతీమణి లక్ష్మి అమ్మవారికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. చంద్రశేఖర్ శెట్టి లక్ష్మీలతో అర్చకులు నరేంద్ర శర్మ అమ్మవారికి పూజలను చేయించారు. పూజల అనంతరం పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులకు కొల్లాపూర్ పట్టణ ఆర్యవైశ్యులకు అమ్మ వారి తీర్థ ప్రసాదాలను అర్చకులు అందజేశారు. మధ్యాహ్న పూజల అనంతరం భక్తులకు కొల్లాపూర్ పట్టణం లోని ఆర్యవైశ్య సంఘ సభ్యులకు మహిళ సభ్య రాండ్ల కు ఆర్యవైశ్య సంఘ బంధువులకు భక్తులకు కొల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం యువజన సంఘం ఆధ్వర్యం లో అన్నదాన ప్రసాదాలను ఉచితం గా అందజేశారు. అలాగే కొల్లాపూర్ పట్టణం లోని వరిదేల శ మీ వృక్ష మండపము దగ్గర వెలిసిన శ్రీ దుర్గా దేవి మాత అమ్మవారు బుధవారం నాలుగవ రోజు శ్రీ కాత్యాయని దేవత రూపం లో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు దిలీప్ శర్మ భక్తులచే అమ్మవారికి ప్రత్యేక పూజాది కార్యక్రమాలను చేయించారు. మధ్యాహ్న పూజల అనంతరం శ్రీ భవాని మాత దీక్ష పరులకు భక్తులకు వరిదేల శమీ వృక్ష మండప అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో అమ్మ వారి తీర్థప్రసాదాలను మధ్యాహ్న అన్న భోజన ప్రసాదాలను ఉచితం గా పంపిణీ చేశారు.

# శ్రీ జయదుర్గా మైసమ్మ దేవ స్థానంలో వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు

శ్రీ మీనాక్షిదేవి రూపంలో భక్తులకు దర్శనం



మియాపూర్ సర్కిల్, , .: గ్రేస్ మేరీ మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా,హైదర్‌న గర్‌లోని స్వయంభూ శ్రీ జయదుర్గా మైస మ్మ దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తి శ్రద్ధల తో కొనసా గుతున్నాయి.ఉత్సవా ల్లో భాగంగా నాల్గవ రోజున శ్రీ శ్రీ శ్రీ జయ దుర్గా మైసమ్మ తల్లి శ్రీ మీనాక్షిదేవి స్వ రూపంలో భక్తులకు దర్శనమిస్తూ అనుగ్ర హిస్తున్నారు.ఈ సందర్భంగా ఆలయం లో అమ్మ వారికి ప్రత్యేక పూజలు,అర్చ నలు నిర్వహించగా, అమ్మవారిని దర్శిం చు కున్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్ర మం చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ... శరన్నవ రాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని,దైవ చింతనను కలిగించే పవిత్రమైన సందర్భ మని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి అమ్మవారి దర్శనం చేసుకుంటు న్నారని పేర్కొన్నారు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రేపు,15వ తేదీన ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగ ణంలో శ్రీ పార్వతీ పర మేశ్వరుల కల్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించనున్నారు.కల్యాణ మహోత్స వం అనంతరం భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పవిత్ర కల్యాణ మహోత్సవానికి భక్తు లు,స్థానిక ప్రజలు కుటుంబ సమేతంగా విచ్చేసి,స్వామి వార్ల కల్యాణాన్ని వీక్షిం చి,అన్నప్రసాదాన్ని స్వీకరించి,శ్రీ పార్వతీ పరమేశ్వరుల,శ్రీ జయదుర్గా మైసమ్మ తల్లి కృపాకటాక్షాలకు ప్రతి ఒక్కరూ పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకు లు విజ్ఞప్తి చేశారు.అమ్మవారి అనుగ్రహం తో ప్రజలందరికీ సుఖశాంతులు,ఆయు రారోగ్యాలు,అష్టైశ్వర్యాలు కలగాలని వారు అమ్మవారిని ఆకాంక్షించారు.

ఫోటో నెంబర్ 1, 2లో....

# రోడ్డుపైకి వచ్చిన ఇంటి మెట్లు.. నిత్యం ట్రాఫిక్‌కు ఆటంకం!

అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోరా?

ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

'పైసలిస్తే పర్మిషన్ ఇస్తారు.. మీరేం చేసుకుంటారో చేసుకోండి' అంటూ దురుసు వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు



మహబూబాబాద్ జిల్లా , : నర్సింహులపేట, మండలం గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతుంటే.. మరోవైపు రోడ్డుపైనే ఇంటి మెట్లు నిర్మించి నిత్యం ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారింది. పలుమార్లు అధికారులకు సమాచారం అందించినా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

### రోడ్డు ప్రజల కోసమా.. వ్యక్తిగత నిర్మాణాల కోసమా?

ప్రజలు రాకపోకలు సాగించాల్సిన రహదారిపై ఇంటి మెట్లు ఉండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిని ఆక్రమించేలా నిర్మాణాలు చేపడితే సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాకపోవడం వెనుక కారణాలేమిటని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారులంటే లెక్కలేదా.. చర్యలు తీసుకునేదెప్పుడు?

ఈ నిర్మాణంపై ప్రశ్నించినప్పుడు, సంబంధిత ఇంటి యజమాని తాను ఒక రాజకీయ పార్టీకి చెందిన వార్డు మెంబర్‌నని చెబుతూ, తన ఇంటి మెట్లను ఎలా తొలగిస్తారో చూస్తానంటూ దురుసుగా మాట్లాడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా, 'పైసలిస్తే పర్మిషన్ ఇస్తారు.. మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి' అంటూ వ్యాఖ్యానించినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తి వివరణ తెలియాల్సి ఉంది.రాజకీయ హోదా ఏదైనా సరే.. ప్రజా రహదారుల విషయంలో నిబంధనలు అందరికీ సమానంగా వర్తించాల్సిందే. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే.

### అధికారులకు బహిరంగ ప్రశ్న!

నర్సింహులపేట మండల కేంద్రంలోని రహదారిపై ఉన్న ఈ మెట్ల నిర్మాణం నిబంధనలకు అనుగుణంగా ఉందా? అనుమతులు ఉంటే వాటి వివరాలను వెల్లడించాలి. ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే నోటీసులకే పరిమితం కాకుండా, చట్టప్రకారం చర్యలు తీసుకుని రహదారిపై ఉన్న ఆక్రమణను తొలగించాలి. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తక్షణమే స్థల పరిశీలన చేపట్టి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రజా రహదారుల పరిరక్షణలో అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక ఫిర్యాదులు వచ్చినా చూసీచూడనట్లు వ్యవహరిస్తారా? అన్నది వేచి చూడాలి.

# ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారా? అమీన్‌పూర్ జవహర్ కాలనీలో 4 నిర్మాణాలపై ప్రశ్నల వర్షం!

నిబంధనలు బేఖాతర్ చేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు? అక్రమ నిర్మాణాలపై చర్యలు ఎక్కడ?



అమీన్‌పూర్: ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నా, భవన నిర్మాణ నిబంధనలు ఉల్లంఘనకు గురవుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు అమీన్‌పూర్ జవహర్ కాలనీలో వ్యక్తమవుతున్నాయి. కాలనీలో 4 భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల పనితీరుపై స్థానికంగా చర్చ జరుగుతోంది. భవన నిర్మాణాలకు అనుమతులు ఉన్నాయా? అనుమతులు ఉంటే వాటికి అనుగుణంగానే నిర్మాణాలు చేపడుతున్నారా? అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులు నిర్మిస్తుంటే అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదు? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

### అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

నిర్మాణాల ప్రారంభ దశలోనే తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం, నిర్మాణాలు పూర్తయ్యే వరకు వేచి చూస్తోందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు అందితే వాటిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

### ప్రజలకు ఒక న్యాయం.. నిర్మాణదారులకు మరో న్యాయమా?

సామాన్య ప్రజలు చిన్నపాటి నిర్మాణాలు చేపట్టినా అనుమతులు, నిబంధనల పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. మరి బహుళ అంతస్తుల భవనాల విషయంలో నిబంధనలు సమానంగా అమలవుతున్నాయా? అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరిగితే వాటిని ఎవరు ప్రోత్సహిస్తున్నారు? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

### ఉన్నతాధికారులు స్పందించాలి

జవహర్ కాలనీలోని 4 నిర్మాణాలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, భవన అనుమతులు, ఆమోదించిన ప్లాన్లు, నిర్మాణాల వాస్తవ పరిస్థితిని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రశ్న ఒక్కటే నిబంధనలు అమలు చేయాల్సిన అధికారులే మౌనంగా ఉంటే, అక్రమ నిర్మాణాలను అడ్డుకునేది ఎవరు?

# పీఎంజే జ్యువెలర్స్ కొత్త స్టోర్ ప్రారంభం



చైతన్య పురి (ప్రతినిధి సక్రు నాయక్) ప్రముఖ లగ్జరీ ఫైన్ జ్యువెలరీ బ్రాండ్ 'పీఎంజే జ్యువెలర్స్' దిల్‌సుఖ్‌నగర్ సమీపంలోని చైతన్యపురిలో తన కొత్త స్టోర్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించింది. తెలంగాణ క్లస్టర్ హెడ్ దీపక్, స్టోర్ మేనేజర్ మధన్ కుమార్ మరియు పలువురు కస్టమర్ల సమక్షంలో ఈ లాంచ్ జరిగింది. ఈ నూతన స్టోర్‌తో భారతదేశంలోని 4 రాష్ట్రాల్లో పీఎంజే జ్యువెలర్స్ మొత్తం స్టోర్ల సంఖ్య 47కి చేరింది. గత 60 ఏళ్లుగా నాణ్యత, నమ్మకానికి ప్రాధాన్యమిస్తున్నామని, దిల్‌సుఖ్‌నగర్ వాసులకు మెరుగైన షాపింగ్ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని సీఈఓ కిరణ్ షిండే తెలిపారు. ఈ స్టోర్‌లో సాంప్రదాయ టెంపుల్, యాంటిక్ గోల్డ్, బ్రైడల్ జ్యువెలరీతో పాటు ఆధునిక డైమండ్, పోల్కి డిజైన్లు అందుబాటులో ఉంచారు. పారదర్శకత కోసం స్టోర్‌లో డైమండ్ టెస్టింగ్ మెషీన్లను (ఖవీం) అందుబాటులో ఉంచినట్లు నిర్వహకులు పేర్కొన్నారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

అమ్మవారి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, సపన్ దేవ్ ,మెట్టు కుమార్ యాదవ్



అమీన్పూర్ మహంకాళి అమ్మవారి ఆలయాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, స్వప్నాదేవి, మెతుకు కుమార్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు సమర్పించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# పటాన్‌చెరు మైత్రి గ్రౌండ్‌లో అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

సప్నాదేవ్ ఆధ్వర్యంలో భారీగా ప్రత్యేక కార్యక్రమాలు.. భక్తులతో కిక్కిరిసిన మైత్రి గ్రౌండ్



పటాన్‌చెరు : పటాన్‌చెరు మైత్రి గ్రౌండ్‌లో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. సప్నాదేవ్ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతో ఉత్సవ ప్రాంగణం సందడిగా మారింది. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో భక్తులు, స్థానిక ప్రజలు హాజరై ఉత్సవాల్లో పాల్గొన్నారు.దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారి ఆరాధన, భక్తి కార్యక్రమాలతో మైత్రి గ్రౌండ్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయాలు, సంస్కృతికి ప్రాధాన్యమిస్తూ నిర్వహించిన ఈ ఉత్సవాలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉత్సవాల నిర్వహణతో మైత్రి గ్రౌండ్‌లో పండుగ వాతావరణం నెలకొంది. భక్తుల భాగస్వామ్యంతో దేవీ నవరాత్రి వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నపుష్ప నగేష్ యాదవ్, సప్నాదేవ్



పటాన్ చెరువు అక్టోబర్ 14 :మహంకాళి అమ్మవారిని మాజీభారతీయ జంటలు ఒకే దేశంలో జన్మించి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు.. హంగర్గ పంచాయతీకి తాళం!

కార్యదర్శి తీరుపై సర్పంచ్, పాలకవర్గ సభ్యుల ఆగ్రహం

బదిలీ అయినా రసీదులు జారీ చేస్తున్నారంటూ ఆరోపణలు.. విచారణకు డిమాండ్



నిజమాబాద్ :నిజమాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం హంగర్గ గ్రామపంచాయతీలో ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్ల కేటాయింపు వ్యవహారం వివాదానికి దారితీసింది. స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్ల కోసం రసీదులు జారీ చేస్తున్నారని గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సోమవారం బదిలీ అయినట్లు తెలిసిందని, అయినప్పటికీ మంగళవారం ఉదయం కార్యాలయానికి వచ్చి తమకు సమాచారం లేకుండానే మరికొందరికి ఇంటి నంబర్ల కోసం రసీదులు జారీ చేశారని సర్పంచ్, పాలకవర్గ సభ్యులు పేర్కొన్నారు. బదిలీ అయిన వ్యక్తి ఏ హోదాలో రసీదులు జారీ చేస్తున్నారని ప్రశ్నించారు. ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయించే క్రమంలో డబ్బులు తీసుకుంటున్నారంటూ ఆరోపణలు చేశారు. ఈ విషయంపై గతంలో పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన చర్యలు తీసుకోలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ వ్యవహారాల్లో పారదర్శకత పాటించాలని, ఇంటి నంబర్ల కేటాయింపు ప్రక్రియపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సంబంధిత ఉన్నతాధికారులు గ్రామానికి వచ్చి వివరణ ఇచ్చే వరకు పంచాయతీ కార్యాలయానికి వేసిన తాళం తీయబోమని స్పష్టం చేస్తూ కార్యాలయం ఎదుట బైఠాయించారు. ఈ వ్యవహారంపై అధికారులు స్పందించి వాస్తవాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

## ధూమపానం మానేస్తే లంగ్స్ రిపేర్ వుతాయా?



దిశ, ఫీచర్స్ : ఏళ్ల తరబడి ధూమపానం చేసేవారు 'ఇన్నాళ్లు స్మోక్ చేశాం కదా, ఇప్పుడు మానేసినా ఏం లాభం?' అనే నిరాశలో ఉంటారు. కానీ, ఇలాంటి వారి ఆలోచనను మార్చే అద్భుతమైన నిజం ఏమిటంటే.. వీరు సిగరెట్ తాగడం ఆపేసిన మరుక్షణమే శరీరంలో రక్షణ వ్యవస్థ మళ్లీ పని చేయడం ప్రారంభిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పొగ ద్వారా ఊపిరితిత్తుల్లోకి వెళ్లే వేలాది హానికర రసాయనాల ప్రభావం తగ్గడంతో శ్వాసకోశాల్లో శ్లేష్మాన్ని (మురికిని) శుభ్రం చేసే 'సిలియా' అనే సూక్ష్మ కణాలు మళ్లీ యాక్టివేట్ అవుతాయి. ఫలితంగా ఊపిరితిత్తుల పనితీరు మెరుగవుతుంది. అందుకే, పొగతాగడం ఆపేయడానికి 'చాలా ఆలస్యమైంది' అని కొనసాగించడం సరికాదంటున్నారు నిపుణులు. దశాబ్దాల తరబడి పొగతాగి, మానేసినా ఆరోగ్యపరంగా కొన్ని ప్రయోజనాలు పొందుతారని చెబుతున్నారు.ధూమపానం వల్ల ఊపిరితిత్తులు తమను తాము బాగుచేసుకునే అద్భుత శక్తిని కలిగి ఉన్నప్పటికీ, జరిగిన నష్టమంతా వంద శాతం తిరిగి పూడ్చడం మాత్రం సాధ్యం కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. ధూమపానం వల్ల ఊపిరితిత్తుల్లోని గాలి గోణులు (ూఅతీ ఝఎం) దెబ్బతిన్నా, అడ్వాన్స్‌డ్ ఎమ్ఫిసిమా (జుఎజూష్త్రఎంవఝ) లాంటి తీవ్రమైన సమస్యలు వచ్చినా లేదా ఊపిరితిత్తుల కణజాలంపై పెద్ద ఎత్తున మచ్చలు (ాఝతీతీఅస్త్ర) ఏర్పడినా అవి శాశ్వతంగా ఉండిపోతాయని చెబుతున్నారు. అంటే సిగరెట్ వల్ల కలిగే నష్టాన్ని శరీరం కొంతవరకు రికవర్ చేయగలిగినప్పటికీ, తీవ్రమైన నిర్మాణపరమైన నష్టం మాత్రం అలానే ఉండిపోతుంది.ఈ విషయంలో అంతర్జాతీయంగా జరిగిన పరిశోధనలు కూడా ఎంతో ఆశాజనకమైన విషయాలను వెల్లడించాయి. 2020లో 'నేచర్ జర్నల్'లో పబ్లిషైన ఒక అధ్యయనం ప్రకారం.. పొగతాగేవారితో పోలిస్తే, ధూమపానాన్ని వదిలేసిన మాజీ స్మోకర్ల శ్వాసకోశాల్లో ఆరోగ్యకరమైన, తక్కువ దెబ్బతిన్న కణాలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. దీన్ని బట్టి పొగతాగడం మానేస్తే ఊపిరితిత్తుల కణాలు మళ్లీ కోలుకోవడానికి తగినంత సమర్థతను కలిగి ఉంటాయని స్పష్టమవుతోందని నిపుణులు అంటున్నారు.కేవలం ధూమపానాన్ని వదిలేయడమే కాకుండా, ఊపిరితిత్తులను మరింత బలంగా మార్చుకోవడానికి కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు. నిత్యం శారీరక వ్యాయామం చేయడం, ఇతరులు వదిలే పొగ (పాసివ్ / సెకండ్ హ్యాండ్ స్మోక్)కు, వాయు కాలుష్యానికి దూరంగా ఉండటం చాలా అవసరం అంటున్నారు నిపుణులు. దీంతో పాటు సమతుల్యమైన పోషకాహారాన్ని తీసుకోవడం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు రాకుండా తగిన వ్యాక్సిన్లు వేయించుకోవడం మంచిది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా దీర్ఘకాలిక దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

## ఏఐ ఎఫెక్ట్.. మారిపోతున్న మనిషి సంభాషణ తీరు!



దిశ, ఫీచర్స్ : సాంకేతిక యుగంలో యంత్రాలకు మనుషుల భాషను, భావాలను నేర్పించే క్రమంలో మనం సరికొత్త విప్లవాన్ని సృష్టించాం. కానీ ఇప్పుడా యంత్రాలే మనం మాట్లాడే తీరును, ఆలోచించే విధానాన్ని మార్చేస్తున్నాయా? అవుననే అనుమానాలే వ్యక్తం అవుతున్నాయి చాలామందిలో. డైలీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాట్‌బాట్‌లతో గంటల తరబడి కన్వర్జేషన్ కొనసాగించేవారి ప్రవర్తనలో, నడవడికలో ఒక రకమైన 'కృత్రిమ' మార్పు వస్తోందని అంతర్జాతీయ పరిశోధనలు సైతం హెచ్చరిస్తున్నాయి.సైటీ' జర్నల్‌లో పబ్లిషైన ఒక తాజా అధ్యయనం ప్రకారం.. ఏఐ చాట్‌బాట్‌లతో నిరంతరం సంభాషించడం వల్ల మనుషుల కన్వర్జేషన్ స్టైల్‌లో క్రమంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పరిశోధకులు ఈ పరిస్థితిని 'రోబోటాయిడ్ హ్యూమన్‌నెస్ అని పిలుస్తున్నారు. సాధారణంగా మానవ సంభాషణల్లో కనిపించే సహజత్వం, భావోద్వేగాలు కాకుండా.. ఏఐ తరహాలోనే పద్ధతిగా, పక్కా లాజిక్‌తో, నిర్దిష్టమైన ఆకృతి ఆధారంగా మాట్లాడటానికి మనుషులు అలవాటు పడుతున్నారని ఈ అధ్యయనం పేర్కొంటున్నది.ఈ మార్పు కేవలం వన్‌సైడ్ నుంచే జరగడం లేదని పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు ఏఐ మన భాషను, మన ప్రవర్తనను అనుకరిస్తూ మరింత మానవీయంగా మారడానికి ప్రయత్నిస్తుంటే.. మరోవైపు మనుషులు మాత్రం ఏఐ అందించే ప్రిడిక్టబుల్, క్రమబద్ధమైన శైలికి అలవాటు పడిపోతున్నారు. క్రమంగా మన సంభాషణల వేగం, వాక్య నిర్మాణం, చివరికి ఆలోచనా విధానంలో కూడా ఈ డిజిటల్ ముద్ర పడుతుందనడానికి సూచనలు కనిపిస్తున్నాయి. మెషిన్ మనిషిలా మారడం ఎంత నిజమో, మనిషి సంభాషణల్లో యంత్రం లాంటి స్పష్టత పెరగడం కూడా అంతే నిజమవుతోందని అధ్యయనాన్ని విశ్లేషించిన నిపుణులు అంటున్నారు.అయితే ఈ 'రోబోటాయిడ్ హ్యూమన్‌నెస్' అనేది ప్రస్తుతం ఒక ప్రతిపాదిత సైద్ధాంతిక భావన మాత్రమే. నిజజీవితంలో, సామాజిక వాతావరణంలో దీని ప్రభావం ఎంత మేర ఉంటుందనే దానిపై ఇంకా సమగ్రమైన ఆచరణాత్మక పరిశోధనలు జరగాల్సి ఉంది. అయినప్పటికీ, మన దైనందిన జీవితంలో ఏఐ వినియోగం, భాగస్వామ్యం పెరుగుతున్న కొద్దీ.. సహజంగా అది మన సాంప్రదాయ భావవ్యక్తీకరణను, సామాజిక సంబంధాలను ఎలా మార్చబోతోందనేది ఒక ఆసక్తికరమైన, ఆలోచించాల్సిన ప్రశ్నగా మారుతోందని నిపుణులు పేథ?్కంటున్నారు.

## పీరియడ్స్ సమయంలో అక్కడ నొప్పి..దేనికి సంకేతం?



నీరు తక్కువగా తీసుకోవడం: మెదడు హైడ్రేషన్‌కు చాలా సెన్సిటివ్‌గా ఉంటుంది. మీరు దాహాన్ని గుర్తించకుండా.. తగినంత నీరు తీసుకోకపోతే.. నీటి తగ్గుదల గంటల తర్వాత తలనొప్పిని కలిగించవచ్చు.

స్లీప్ రిథమ్: ఒక రోజు 10 గంటలకు పడుకోవడం.. మరుసటి రోజు అర్ధరాత్రి తర్వాత.. స్లీప్ షెడ్యూల్ చేంజ్ చేయడం సరికాదు అంటున్నారు నిపుణులు. వారాంతాల్లో తారుమారయ్యే స్లీపింగ్ షెడ్యూల్.. మెదడు పనికి అంతరాయం కలిగించవచ్చు. కారణం బ్రెయిన్ సరిగా పని చేయడానికి స్థిరత్వం అవసరం. దాన్ని చాలాసార్లు భంగపరిస్తే తలనొప్పి మూల్యంగా చెల్లించాల్సి వస్తుంది.40 ఏళ్లకు ముందే పీరియడ్ ఆగిపోతే... పరిస్థితి ఏంటి?మెడ పోస్చర్, స్క్రీన్: చాలా మంది తమకు తెలియకుండానే తలను కొంచెం ముందుకు నెట్టి కూర్చుంటారు. దీంతో కపాలం దిగువన ఉన్న కండరాలపై నెమ్మదిగా, నిరంతర భారం పడుతుంది. గంటల తరబడి స్క్రీన్ గ్లేర్, తక్కువ కనురెప్పలు కలిపి ఉంటే.. ఒత్తిడి నెమ్మదిగా పెరుగుతుంది, చివరకు తట్టుకోలేనంతగా మారుతుంది.ఇది కేవలం దోపిడీ కాదు.. నరమేధం: ఔషధాల ధరలపై సుప్రీంకోర్టు ఆగ్రహంభోజనం స్కిప్ చేయడం: ఇది కూడా చాలా మంది మర్చిపోయే విషయం. చాలా సేపు తినకుండా ఉంటే గ్లూకోజ్ నెమ్మదిగా తగ్గుతుంది. మెదడు విశ్లేషిస్తుంది.. శరీరం స్పందిస్తుంది. ఈ స్పందనలో భాగమే తలనొప్పి.బ్యాక్‌గ్రౌండ్ స్ట్రెస్: చాలా మందిలో నిరంతం ఏదో ఒక స్ట్రెస్ బ్యాక్ గ్రౌండ్‌లో ఉంటూనే ఉంటుంది. ఇది కొంచెం క్లిష్టం. దీంతో దవడ కొంచెం బిగుసుకుంటుంది. భుజాలు పైకి లేస్తాయి. స్కాల్ప్ కండరాలు పూర్తిగా రిలీజ్ కావు. చివరకు తలనొప్పికి దారితీస్తుంది.వైద్య రంగంలో అద్భుతం: ఛాతీలో 3 కేజీల ట్యూమర్‌ను తొలగించిన వైద్యులుఏం చేయాలి?తలనొప్పి వస్తున్న సమయం.. ఆ రోజు ఏం తిన్నారు.. ముందు ర్నో రాత్రి ఎలా నిద్రపోయారు.. స్ట్రెస్ స్థాయి ఎలా ఉంది.. అనేవి నోట్ చేసుకోండి. ఇలా రెండు వారాలు చేయండి. చాలా మందికి ఊహించని ప్యాటర్న్ కనిపిస్తుంది. ఒకసారి మూల కారణం స్పష్టంగా కనిపిస్తే.. కొందరిలో నొప్పి మొదలయ్యే ముందే దాన్ని పరిష్కరించవచ్చు. అదే నిజమైన తేడా. టాబ్లెట్ ఇప్పటికే జరుగుతున్నదాన్ని మేనేజ్ చేయగలిగితే.. మీ ట్రిగ్గర్‌లను అర్థం చేసుకోవడం జరుగుతున్నదాన్ని మార్చేందుకు సహాయపడుతుంది. మూల కారణాన్ని కనుగొనడం పూర్తిగా తలనొప్పిని నివారిస్తుంది.

# కణితులు లేని 'క్యాన్సర్' - ఈ లక్షణాలు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలట!

### ఇతర క్యాన్సర్లతో పోలిస్తే బ్లడ్? క్యాన్సర్? భిన్నం అంటున్న నిపుణులు! ముందుగానే గుర్తించి అలర్ట్ కావాలని సూచన!



క్యాన్సర్ అనగానే చాలా మందికి కణితులు గుర్తుకొస్తుంటాయి. కానీ, రక్త క్యాన్సర్లు అందుకు భిన్నం. ఈ క్యాన్సర్?లో కణితులేమీ ఉండవు. పైగా ప్రారంభంలోనే రోజువారీ అలసట, జలుబు మాదిరి లక్షణాలు ఉండటం వల్ల పోల్చుకోవటం కష్టమవుతుంది. అందుకే వీలైనంత ముందుగా గుర్తించేలా అవగాహన కలిగి ఉండాలని సీనియర్ హెమటాలజిస్ట్ డా. శైలేష్ ఆర్. సింఘీ సూచిస్తున్నారు. ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.మన రక్తంలో చాలా రకాల కణాలుంటాయని.. ముఖ్యంగా, చెప్పుకోవాల్సినవి ప్లేట్?లెట్లు, తెల్ల కణాలు, ఎర్ర కణాలు. వీటిల్లో వేటి నుంచైనా క్యాన్సర్ రావచ్చని హెచ్చరిస్తున్నారు. అందులో ప్రధానమైన వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం!

### లుకేమియా

రక్తం ఏర్పడటంలో పాలు పంచుకునే ఎముకమజ్జలో మొదలయ్యే రకం ఇది. ఇందులో అసహజ తెల్లరక్త కణాలు విపరీతంగా పుట్టుకొస్తాయని.. దీంతో ఇన్?ఫెక్షన్లతో పోరాడే శక్తి సన్నగిల్లుతుందంటున్నారు. ఆరోగ్యకరమైన ప్లేట్?లెట్ల, ఎర్ర రక్త కణాల ఉత్పత్తి సైతం తగ్గిపోతుందని వివరిస్తున్నారు. లుకేమియాలో అక్యూట్/ క్రానిక్ లింఫోసైటిక్, అక్యూట్/ క్రానిక్ మైలాయిడ్ ఇలా చాలా రకాలు ఉన్నాయని.. వ్యాధి రకాలను బట్టి అలసట, తరచూ ఇన్‌ఫెక్షన్లు రావడం, జ్వరం, చిన్న దెబ్బలకే చర్మంపై నల్లటి మచ్చలు పడటం లేదా కందిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయని చెబుతున్నారు.

### లింఫోమా

ఇది రోగనిరోధక వ్యవస్థలో భాగమైన లింఫోసైట్లు (ాఎజూష్త్రశీఎ్వం) అనే ఒక రకం తెల్ల రక్తకణాల్లో తలెత్తే క్యాన్సర్ అని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ప్రధానంగా హాడ్జ్?కిన్, నాన్ హాడ్జ్?కిన్ అని రెండు రకాలు ఉన్నాయని.. లింఫ్ గ్రంథులు ఉబ్బడం, అకారణంగా బరువు తగ్గడం, తీవ్రమైన అలసట, చర్మంపై దురద లేదా మార్పులు, శరీర భాగాలలో నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తుంటాయని వివరిస్తున్నారు. అయితే, ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన అవి కచ్చితంగా లింఫోమా (ాఎజూష్త్రశీఝ) సంకేతాలేనని చెప్పలేమని.. ఎందుకంటే, ఇలాంటి లక్షణాలు విడవకుండా వేధిస్తుంటే మాత్రం డాక్టర్లను సంప్రదించి, టెస్ట్? చేయించుకోవడం మంచిదంటున్నారు.

### మైలోమా

రక్తంలోని ప్లాస్మా కణాలు ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయని.. ఈ కణాలలో వచ్చే క్యాన్సర్‌నే 'మైలోమా' అంటారంటున్నారు. ఇందులో అసహజ ప్లాస్మా కణాలు ఎముకమజ్జ లో పేరుకుపోయి, ఆరోగ్యకరమైన రక్తకణాల ఉత్పత్తిని దెబ్బతీస్తాయని.. ఇవి ఎముకలతో పాటు కిడ్నీల వంటి ఇతర అవయవాలపైనా తీవ్ర ప్రభావం చూపుతాయంటున్నారు. ఈ వ్యాధి బారిన పడినప్పుడు ఎముకల నొప్పి, ముఖ్యంగా వీపు లేదా పక్కటెముకల్లో విపరీతమైన నొప్పి వస్తుందని.. దీంతో పాటు తరచూ ఇన్‌ఫెక్షన్లు రావడం, తీవ్రమైన అలసట, ఆయాసం, నీరసం, చిన్న దెబ్బలకే చర్మంపై నల్లటి మచ్చలు పడటం లేదా రక్తస్రావం కావడం, ఎముకలు బలహీనపడి తేలికగా విరగడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయంటున్నారు. అయితే, చాలా మందిలో తొలిదశలో ఎలాంటి లక్షణాలూ కనిపించకపోవచ్చని.. కొన్నిసార్లు ఇతర ఆరోగ్య సమస్యల కోసం సాధారణ పరీక్షలు చేయించుకునేటప్పుడు మాత్రమే మైలోమా ఉన్నట్లు అనుకోకుండా బయటపడుతుంటుందంటున్నారు.

## ఎముకలు బలహీనమవుతున్నాయా?

# తినే ఆహారం కూడా ప్రభావితం చేస్తుందని తెలుసా?

### మీరు చేసే చిన్న తప్పులే ఎముకలను దెబ్బతీస్తాయట! అవేంటో తెలుసా?



క్యాల్షియం మన శరీరానికి అత్యంత కీలకమైన ఖనిజం. ఇది బలమైన ఎముకలు, దంతాల నిర్మాణానికే కాకుండా సరైన రక్తపోటు, కండరాల కదలికలు, నరాల సంకేతాల పనితీరుకు ఎంతో అవసరం. శరీరంలో క్యాల్షియం స్థాయిలు తగ్గినప్పుడు ఎముకలు బలహీనపడి, వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అయితే, మనం తీసుకునే కొన్ని రకాల ఆహారాలు శరీరంలోని క్యాల్షియాన్ని తగ్గించడమే కాకుండా, ఎముకల ఆరోగ్యాన్ని కూడా దెబ్బతీస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంగా ఎముకల బలాన్ని కాపాడుకోవడానికి మనం దూరంగా ఉంచాల్సిన ఆ ఆహారాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

### సాఫ్ట్ డ్రింక్స్, సోడాలు

ప్రస్తుతం పార్టీలు, వేడుకలలో కూల్ డ్రింక్స్, ముఖ్యంగా సోడాలు తాగడం సర్వసాధారణం అయిపోయింది. అయితే, వీటిని అతిగా తీసుకోవడం వల్ల శరీరంలో క్యాల్షియం లోపం ఏర్పడుతుంది. ఈ పానీయాలలో ఉండే ఫాస్ఫారిక్ యాసిడ్ శరీరం క్యాల్షియంను గ్రహించకుండా అడ్డుకుంటుంది. దీనివల్ల ఎముకలలో ఉన్న క్యాల్షియం స్థాయిలు క్రమంగా తగ్గిపోయి, అవి బలహీనపడతాయి. కాబట్టి, ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సాఫ్ట్ డ్రింక్స్ తీసుకోవడం వీలైనంత వరకు పరిమితం చేయడం చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

### రెడ్ మీట్

బీఫ్ వంటి రెడ్ మీట్, అలాగే సాసేజ్‌లు, బేకన్, హాట్ డాగ్స్ వంటి ప్రాసెస్ చేసిన మాంసాలను అతిగా తినడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది ఎముకల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. అంతేకాకుండా, ఈ ఆహారాలలో ఉండే అధిక ప్రోటీన్, సోడియం వల్ల శరీరం నుంచి క్యాల్షియం మూత్రం ద్వారా ఎక్కువగా బయటకు విసర్జించబడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరం క్యాల్షియం గ్రహించే ప్రక్రియకు ఆటంకం కలిగించి, ఎముకలను బలహీనపరుస్తుందంటున్నారు. కాబట్టి, ఎముకల ఆరోగ్యం మెరుగ్గా ఉండటానికి ఇటువంటి మాంసాలను పరిమితంగా తీసుకోవడం చాలా మంచిది.

### స్వీట్లు, బేక్ చేసిన పదార్థాలు

కేకులు, క్యాండీలు, కుకీలు, పేస్ట్రీలు వంటి ఆహార పదార్థాలలో చక్కెర, రిఫైండ్ కార్బోహైడ్రేట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరం క్యాల్షియం సరిగ్గా గ్రహించకుండా అడ్డుకుంటాయి. అంతేకాకుండా, ఈ తీపి పదార్థాలను అతిగా తీసుకోవడం వల్ల శరీరంలో వాపు ఏర్పడి, అది ఎముకల సాంద్రతను తగ్గించి వాటిని మరింత బలహీనపరుస్తుంది. కాబట్టి, ఎముకల పటిష్టత కోసం ఇటువంటి మితిమీరిన తీపి పదార్థాలకు దూరంగా ఉంటూ, వాటి స్థానంలో తాజా పండ్లు లేదా డ్రై ఫ్రూట్స్ వంటి ఆరోగ్యకరమైన స్నాక్స్ ఎంచుకోవడం చాలా మంచిది.

### టీ, కెఫీన్ పానీయాలు

టీలో కెఫీన్ ఉంటుంది. ఇది శరీరం క్యాల్షియంను గ్రహించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ముఖ్యంగా కెఫీన్ ఎక్కువగా ఉండే టీని రోజులో అతిగా తాగడం వల్ల, శరీరంలోని క్యాల్షియం మూత్రం ద్వారా బయటకు విసర్జించబడుతుంది. ఇది క్రమంగా ఎముకల ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాబట్టి, ఎముకలను రక్షించుకోవడానికి, టీ తాగడాన్ని పరిమితం చేసుకోవాలి. దానికి బదులుగా తగినంత నీరు తాగడం లేదా క్యాల్షియం అధికంగా ఉండే పాలు, మజ్జిగ వంటి ఆరోగ్యకరమైన పానీయాలను ఎంచుకోవడం చాలా మంచిది.

### ఆల్కహాల్

మద్యాన్ని అతిగా సేవించడం వల్ల ఎముకల ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతుంది. ఆల్కహాల్ శరీరం క్యాల్షియంను గ్రహించే శక్తిని తగ్గించడమే కాకుండా, ఎముకల పునరుత్పత్తికి అవసరమైన విటమిన్ డి ప్రక్రియను కూడా దెబ్బతీస్తుంది. దీనివల్ల ఎముకల సాంద్రత తగ్గి, అవి త్వరగా బలహీనపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా, స్వల్ప గాయాలకే ఎముకలు విరిగే ప్రమాదం పెరుగుతుందంటున్నారు. కాబట్టి, ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆల్కహాల్ తీసుకునే అలవాటుకు దూరంగా ఉండటం లేదా పూర్తిగా పరిమితం చేసుకోవడం చాలా ముఖ్యం.

### నూనె పదార్థాలు, వేపుళ్లు

ఫ్రైడ్ చికెన్, సమోసాలు, పకోడీల వంటి నూనె ఎక్కువగా ఉండే ఆహారాలు ఎముకల ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. ఈ పదార్థాలలో అనారోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపుకు దారితీయడమే కాకుండా, జీర్ణవ్యవస్థలో క్యాల్షియం కొవ్వులతో కలిసిపోవడం వల్ల శరీరం దానిని గ్రహించలేకపోతుంది. ఇది క్యాల్షియం శోషణ ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపి, క్రమంగా ఎముకలు బలహీనపడటానికి కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. అందువల్ల, ఇటువంటి వేపుళ్లను పరిమితంగా తీసుకోవడం, తక్కువ నూనెతో వండిన తేలికపాటి, ఆరోగ్యకరమైన భోజనానికి ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో మంచిదని సూచిస్తున్నారు.

# అరటిపండు లేదా నారింజ బీపీ కంట్రోల్‌కు ఏది తినాలో తెలుసా?




అధిక రక్తపోటు ఉన్నవారు ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ముఖ్యంగా పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు ఉండే పండ్లను ఆహారంలో చేర్చుకోవడం మంచిది. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు మంచిదా? నారింజ మంచిదా? ఈ రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరమో తెలుసుకుందాం.. అధిక రక్తపోటు ఉన్నవారు ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సమతుల్య ఆహారంలో భాగంగా పండ్లను తీసుకోవడం మంచిది. ముఖ్యంగా పొటాషియం, ఫైబర్, ఇతర పోషకాలు ఎక్కువగా ఉండే పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే బీపీ ఉన్నవారికి అరటిపండు మంచిదా? నారింజ మంచిదా? అనే సందేహం చాలామందికి ఉంటుంది.అరటిపండులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. నారింజలో విటమిన్ సి, ఫైబర్‌తో పాటు ఫ్లేవనాయిడ్లు వంటి సహజ పోషకాలు ఉంటాయి. అయితే ఈ రెండింటిలో ఒకదానిని మాత్రమే ఎంచుకోవాల్సిన అవసరం లేదు. రెండింటినీ సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు.

### బీపీకి పొటాషియం ఎందుకు అవసరం?

శరీరంలో సోడియం స్థాయిని సమతుల్యం చేయడంలో పొటాషియం సహాయపడుతుంది. అదనపు సోడియంను మూత్రం ద్వారా బయటకు పంపడంలో, రక్తనాళాలు సక్రమంగా పనిచేయడంలో ఇది ఉపయోగపడుతుంది. అందుకే బీపీ నియంత్రణకు అనుకూలమైన ఆహారంలో పొటాషియం ఉండే పండ్లకు ప్రాధాన్యం ఉంటుంది.

### అరటిపండులో పొటాషియం ఎక్కువ

ఒక మధ్యస్థ పరిమాణం ఉన్న అరటిపండులో సుమారు 400 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. అయితే పండు పరిమాణాన్ని బట్టి ఈ మొత్తం మారవచ్చు. బీపీని నియంత్రించుకోవడానికి అవసరమైన పొటాషియంను ఆహారం ద్వారా పొందడంలో అరటిపండు ఉపయోగపడుతుంది. అయితే కేవలం అరటిపండ్లు తినడం వల్లే బీపీ తగ్గుతుందని చెప్పలేం.

### నారింజలోనూ ముఖ్యమైన పోషకాలు

అరటిపండుతో పోలిస్తే నారింజలో పొటాషియం కొంత తక్కువగా ఉండవచ్చు. అయితే ఇందులో విటమిన్ సి, ఫోలేట్, ఫ్లేవనాయిడ్లు వంటి అనేక పోషకాలు ఉంటాయి. విటమిన్ సి శరీరంలోని యాంటీఆక్సిడెంట్ వ్యవస్థకు సహాయపడుతుంది. నారింజను జ్యూస్‌గా కాకుండా పండుగా తింటే ఫైబర్ కూడా లభిస్తుంది.

### మరి అరటిపండా.. నారింజా?

బీపీ ఉన్నవారు ఈ రెండింటిలో ఒకదానినే ఎంచుకోవాల్సిన అవసరం లేదు. అరటిపండు ద్వారా పొటాషియం లభిస్తే.. నారింజ ద్వారా విటమిన్ సి, ఫైబర్, ఇతర పోషకాలు లభిస్తాయి. అరటిపండు, నారింజతో పాటు యాపిల్, కివీ, పుచ్చకాయ, అవకాడో వంటి పండ్లను కూడా వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా తీసుకోవచ్చు.

### పండ్లు తింటేనే బీపీ అదుపులోకి వస్తుందా?

కేవలం అరటిపండ్లు లేదా నారింజ తినడం వల్ల అధిక రక్తపోటు పూర్తిగా నియంత్రణలోకి రాదు. ఉప్పు తక్కువగా తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా ముఖ్యమే. వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వాడాలి.

# ట్రెడిషనల్ లుక్‌లో యాంకర్ అనసూయ.. అదిరిపోయే ఫొటోలు!



సోషల్ మీడియాలో అనసూయ భరద్వాజ్ పేరు వింటేనే యూత్‌లో ఒక ప్రత్యేకమైన జోష్ వస్తుంది. ఈ హాట్ బ్యూటీ ఏ ఫోటోషూట్ షేర్ చేసినా క్షణాల్లో వైరల్ అవ్వడం సర్వసాధారణం. సాధారణంగా 35 ఏళ్లు దాటాక ఎవరికైనా వయసు ఛాయలు, శారీరక మార్పులు కనిపిస్తుంటాయి. కానీ,యసు పెరుగుతున్నా అనసూయ అందం మాత్రం తగ్గడం లేదు. టీనేజ్ అమ్మాయిలా కనిపిస్తూ ఆకట్టుకుంటోంది. తాజాగా ఆమె ట్రెడిషనల్ చీరకట్టులో దిగిన లేటెస్ట్ ఫొటోలు నెట్టింట గుబులు పుట్టిస్తున్నాయి. ఆ విశేషాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. అనసూయ తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఫొటోల్లో ఆమె లుక్ పూర్తిగా హైలైట్ అవుతోంది. ట్రెడిషనల్ హ్యాండ్లూమ్‌ను కంటెంపరరీ స్టైల్‌తో మిక్స్ చేసి ఆమె ఈసారి అందరినీ అట్రాక్ట్ చేసింది. రిచ్ కాపర్-మెటాలిక్ ట్రెడిషనల్ సిల్క్ చీరపై ఉన్న అందమైన జరీ బోర్డర్ భారతీయ నేత కళా నైపుణ్యానికి అద్దం పడుతోంది. ఇక ఈ చీరకు తను ధరించిన బ్లౌజ్ మరింత స్పెషల్‌గా నిలిచింది. స్లీవ్‌లెస్, హై-షైన్ మెటాలిక్ హాల్టర్-నెక్ బ్లౌజ్ ఈ ట్రెడిషనల్ లుక్‌కి ఒక మోడ్రన్ టచ్‌నిచ్చింది. ఫ్యాన్స్ ఫిదా.. నెట్టింట వైరల్ కామెంట్స్: అనసూయ పోస్ట్ పెట్టిన నిమిషాల వ్యవధిలోనే ఈ ఫొటోలు సోషల్ మీడియాను షేక్ చేశాయి. ఫ్యాన్స్ అయితే "బ్యూటిఫుల్", "స్టక్చర్ క్వీన్" అంటూ రకరకాల కామెంట్లతో పోస్టును నింపేస్తున్నారు. ఎప్పటికప్పుడు తన గ్లామర్ అందాలతో కుర్రకారుకు నిద్రలేకుండా చేసే అనసూయ, ఈసారి ట్రెడిషనల్ వేర్‌లోనూ తనదైన గ్లామర్ యాడ్ చేసి అందరి హృదయాలను కొల్లగొట్టింది. ఇక నూకేశ్ మల్లా మేకప్, మహేష్ రావులపల్లి హెయిర్ స్టైలింగ్ ఈ లుక్‌ను మరింత పర్ఫెక్ట్‌గా మార్చాయి. సినిమాల్లోనూ దూసుకుపోతున్న యాంకర్: కేవలం సోషల్ మీడియా ట్రెండ్స్, గ్లామర్ షో మాత్రమే కాకుండా నటిగానూ అనసూయ తన సత్తా చాటుతోంది. విభిన్నమైన కథలను, పాత్రలను ఎంచుకుంటూ వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఈ ఏడాది వచ్చిన 'నాగబంధం -- ది సీక్రెట్ ట్రెజర్' చిత్రంలో ఆమె పోషించిన 'లీలావతి' పాత్రకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇక గ్లామర్, ఫిట్‌నెస్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇక మొత్తానికి చూస్తే, వయసు ఎప్పటికీ నెంబర్ మాత్రమేనని నిరూపిస్తూ అనసూయ భరద్వాజ్ రోజురోజుకూ మరింత అందంగా తయారవుతున్నారు. ట్రెడిషనల్ చీరలోనూ మోడ్రన్ స్టైల్ ఉట్టిపడేలా ఆమె చేసిన ఈ ఫొటోషూట్ ప్రస్తుతం నెట్టింట హాట్ టాపిక్‌గా నిలిచింది. ఇక గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ ముందుకు సాగుతున్న అనసూయ, మున్ముందు మరెన్నో వైవిధ్యమైన ప్రాజెక్ట్‌లతో ప్రేక్షకులను అలరించడం ఖాయం.



# వెకేషన్ మోడ్‌లో మీనాక్షి చౌదరి.. క్యూట్ లుక్స్‌తో ఫిదా!





టాలీవుడ్ యంగ్ గ్లామరస్ బ్యూటీ మీనాక్షి చౌదరి ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నారు. షూటింగ్‌ల రద్దీ నుంచి కాస్త విరామం తీసుకుని ఈ అందాల భామ వియత్నాం వెకేషన్‌కు వెళ్లారు. అక్కడ ప్రకృతి ఒడిలో బైక్ ట్రిప్ వేస్తూ తీసుకున్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయగా, అవి నిమిషాల్లో వైరల్ అయ్యాయి. సింపుల్ అండ్ స్టైలిష్ క్యాజువల్ అవుట్‌ఫిట్‌లో మీనాక్షి క్యూట్ లుక్స్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఆ విశేషాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.. వియత్నాంలో అడ్వెంచరస్ బైక్ ట్రిప్: వియత్నాంలోని ప్రసిద్ధ హా జియాంగ్ లూప్‌లో మూడు రోజుల పాటు సాగిన బైక్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలను మీనాక్షి ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "నేను కోరుకున్న సమయంలో ఈ ట్రిప్ దొరికింది. బైక్‌పై ప్రకృతి ఒడిలోకి వెళ్లడం నా జీవితంలో అత్యంత అద్భుతమైన అనుభూతి. ఈ ప్రయాణంలో మంచి వ్యక్తులను కలవడంతో పాటు, తనను తాను కొత్తగా తెలుసుకున్నానని ఆమె పేర్కొన్నారు. పచ్చని లోయల మధ్య క్యూట్ పోజులు: ఉత్తర వియత్నాంలోని పచ్చని పర్వతాలు, లోయల బ్యాక్‌డ్రాప్‌లో రాళ్లపై కూర్చుని చిరునవ్వులు చిందిస్తూ మీనాక్షి ఇచ్చిన పోజులు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. ఇతర ప్రయాణికులతో కలసి భోజనం చేస్తూ, సరదాగా గడిపిన క్షణాలను ఆమె షేర్ చేశారు. ఇక ఈ ట్రిప్‌లో ఆమె వేసుకున్న టూ-టోన్ లాంగ్ స్లీవ్ టాప్, ఆలివ్ కార్గో ప్యాంట్, వైల్డ్ బైకింగ్ బూట్స్ అవుట్‌ఫిట్ ఆమెకు పర్ఫెక్ట్ అడ్వెంచరస్ అండ్ క్యూట్ లుక్‌ను అందించాయి. తెలుగు, తమిళ చిత్రాలతో ఫుల్ స్పీడ్: సోషల్ మీడియా హడావుడితో పాటు సినీ కెరీర్‌లోనూ మీనాక్షి చౌదరి దూసుకుపోతున్నారు. ఇటీవలే 'అనగనగా ఒక రాజు' చిత్రంతో ప్రేక్షకులను అలరించిన ఈ భామ, ప్రస్తుతం అక్కినేని నాగచైతన్య సరసన భారీ మైథలాజికల్ మూవీ 'వృషకర్మ'లో కథానాయికగా నటిస్తున్నారు. ఇక దీనితో పాటు నితిన్ సరసన ఒక క్రేజీ రొమాంటిక్ కామెడీ లవ్ స్టోరీలో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. ఇక మొత్తానికి చూస్తే, వెకేషన్ మూడ్‌లో ఉన్న మీనాక్షి చౌదరి గ్లామరస్ అండ్ సింపుల్ ఫొటోలు సోషల్ మీడియాలో నెటిజన్లకు కంటివిందు చేస్తున్నాయి. ఒకవైపు బిజీ షూటింగ్స్, మరోవైపు రిఫ్రెషింగ్ ట్రిప్స్‌తో పర్ఫెక్ట్ బ్యాలెన్స్ మెయింటెన్ చేస్తున్న ఈ యంగ్ బ్యూటీ.. రాబోయే రోజుల్లో 'వృషకర్మ' వంటి క్రేజీ ప్రాజెక్టులతో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తారో వేచి చూడాలి.



# నైట్ లైట్స్‌లో మెస్మరైజ్ చేస్తున్న 'మంగళవారం' బ్యూటీ పాయల్!



సోషల్ మీడియాలో ఎప్పుడూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ తన మోడర్న్ డ్రెస్సులతో అందరినీ ఆకట్టుకునే టాలీవుడ్ బ్యూటీ పాయల్ రాజ్‌పుత్, తాజాగా ఒక కొత్త డిజైన్ నైట్ డ్రెస్ ఫొటోలను షేర్ చేసి నెట్టింట రచ్చ చేస్తున్నారు. ఆ పిక్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె వేసుకున్న ఈ ప్రత్యేకమైన డ్రెస్ కూలింగ్ లుక్‌లో ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తూ కుర్రకారును మంత్రముగ్ధులను చేస్తోంది. ఆ విశేషాలు చూద్దాం.. రిసార్ట్-వేర్ స్టైల్ కో-ఆర్డ్ సెట్ ప్రత్యేకత: పాయల్ రాజ్‌పుత్ షేర్ చేసిన ఈ లేటెస్ట్ ఫొటోల్లో ఆమె వేసుకున్న డ్రెస్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. డార్క్ టీల్ లేదా గ్రీన్ కలర్ ఫ్లోరల్ ప్రింటెడ్ స్కర్ట్ కో-ఆర్డ్ సెట్‌తో పాటు స్లీవ్‌లెస్ క్రాప్ టాప్‌ను ఆమె ధరించారు. ఇక వెకేషన్స్‌కు, వేసవి కాలంలో రిలాక్స్ అవ్వడానికి ఇది పర్ఫెక్ట్ చాయిస్ అని చెప్పవచ్చు. దీనికి తోడు వైట్ కార్డిగన్‌తో ఆమె ఈవెనింగ్ లుక్ మరింత క్లాసీగా, ఆకర్షణీయంగా కనిపిస్తోంది.స్టైలిష్ షూస్, గ్లామర్ టచ్: మెటాలిక్ స్ట్రాపీ శాండల్స్‌తో పాయల్ లుక్ మరింత ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఈ సింపుల్ యాక్సెసరీస్ ఆమె లుక్‌ను మరింత ట్రెండీగా మార్చేశాయి. ఇక రాత్రి పూట నైట్ లైట్స్‌లో దిగిన ఈ ఫొటోల్లో పాయల్ ఎంతో అందంగా, గ్లామరూగా కనిపిస్తూ అభిమానుల మనసు దోచుకుంటున్నారు. ఆమె మేకింగ్ స్టైల్ చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. టెలివిజన్ నుంచి టాలీవుడ్ స్టార్‌డమ్ వరకు: పాయల్ రాజ్‌పుత్ కెరీర్ ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. హిందీ సీరియల్ 'సప్నోన్ సే భరే నైనా'తో నటిగా కెరీర్ ప్రారంభించిన ఆమె, 2017లో 'చన్నా మేరేయా' సినిమాతో పంజాబీ చిత్రసీమలోకి అడుగుపెట్టి ఉత్తమ తొలి నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత 'వీరే కి వెడ్డింగ్'తో బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన 'ఆర్ఎక్స్ 100' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై భారీ క్రేజ్ సంపాదించుకున్నారు. ఆ తరువాత 'వెంకీ మామ', 'మంగళవారం' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించి అగ్ర హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో బిజీ: ప్రస్తుతం పాయల్ రాజ్‌పుత్ చేతిలో పలు పాన్ ఇండియా మరియు క్రేజీ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. టైటిల్ రోల్‌లో ఆమె నటిస్తున్న 'వెంకటలచ్చిమి' సినిమా 6 భాషల్లో తెరకెక్కుతోంది. ఇటీవల ఏప్రిల్ 3, 2026న ఆమె నటించిన తమిళ చిత్రం 'లీడర్' విడుదలైంది. అలాగే పంజాబీ చిత్రాలు 'ఖుష్ఖబ్రి', 'ది గ్రేట్ పంజాబ్ రాబరీ'తో పాటు తెలుగులో 'కిరాతక', హిందీలో 'గోల్మాల్' వంటి రాబోయే ప్రాజెక్ట్‌లతో ఆమె ఫుల్ బిజీగా ఉన్నారు. ఒకవైపు సినిమాలతో దూసుకెళ్తూనే, మరోవైపు ఇలా ట్రెండీ ఫోటోషూట్లతో అలరిస్తున్న పాయల్ క్రేజ్ రోజురోజుకూ పెరుగుతోంది అంటున్నారు అభిమానులు.



# వెండితెరపైనే కాదు.. సేవలోనూ రష్మిక స్పెషల్!




నేషనల్ క్రష్ రష్మిక మందన్న కేవలం గ్లామరస్ హీరోయిన్‌గానే కాకుండా తన ఉదారతతో, మంచి మనసుతో అందరి హృదయాలను గెలుచుకుంటున్నారు. ఆపదలో ఉన్న 400 కుటుంబాలకు అండగా నిలిచేందుకు 'ప్రాజెక్ట్ అన్నపూర్ణ' అనే ప్రత్యేక సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టి నిజమైన రియల్ లైఫ్ స్టార్ అనిపించుకుంటున్నారు. తన రాబోయే చిత్రం 'రణబాలి'లోని జయమ్మ పాత్ర స్ఫూర్తితో చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమ విశేషాలు ఇప్పుడు చూద్దాం..

'ప్రాజెక్ట్ అన్నపూర్ణ'తో 400 కుటుంబాలకు ఆసరా: దక్షిణ భారతదేశంలోని హైదరాబాద్, మహబూబ్‌నగర్, అనంతపురం, విజయవాడ, బెంగళూరు, కొచ్చి, చెన్నై, కొడగు వంటి 8 ప్రధాన ప్రాంతాల్లోని 400 పేద కుటుంబాలను రష్మిక దత్తత తీసుకున్నారు. మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకుల ఖర్చును తానే స్వయంగా భరిస్తానని ప్రకటించారు. ఒక్కో కిట్‌లో 75 కిలోల బియ్యం, గోధుమ పిండి, పప్పులు, వంట నూనె, టీ పొడి వంటి పూర్తి ఆహార పదార్థాలను అందిస్తూ ఆ కుటుంబాల్లో నింపిన వెలుగులు ప్రశంసలు అందుకుంటున్నాయి.

ఏడాది పాటు కంటిన్యూగా సాయం: గతంలో తాను చేసిన సేవా కార్యక్రమాలను ఎప్పుడూ ప్రచారం చేసుకోలేదని, కానీ తను చూసి మరికొందరు ప్రేరణ పొంది సాయం చేయడానికి ముందుకు వస్తారనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని పంచుకున్నట్లు రష్మిక తెలిపారు. ఈ సాయాన్ని ఒకే సారికి పరిమితం చేయకుండా రాబోయే ఏడాది కాలం పాటు నిరంతరం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. ఇక నిత్యావసరాల ఖర్చు తగ్గితే ఆయా కుటుంబాలు తమ పిల్లల చదువులు, భవిష్యత్తు ప్రణాళికలపై దృష్టి పెట్టవచ్చనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

జయమ్మ పాత్రే అసలైన స్ఫూర్తి: విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' చిత్రంలో రష్మిక 'జయమ్మ' పాత్రలో కనిపిస్తున్నారు. 1876-78 నాటి కరవు నేపథ్యంలో సాగే ఈ కథలోని జయమ్మ పాత్రకు, తన నిజ జీవిత వ్యక్తిత్వానికి చాలా దగ్గర పోలికలు ఉన్నాయని ఆమె వెల్లడించారు. ఇక ఆ పాత్రలోని దయ, సేవాభావమే తనను ఈ దిశగా అడుగులు వేసేలా చేసిందని, ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ప్రేమాభిమానాలకు ప్రతిగా ఈ సేవలు అందిస్తున్నానని చెప్పారు.

సేవలోనూ స్పెషల్ అనిపించుకుంటున్న నేషనల్ క్రష్: పెద్ద మొత్తంలో సాయం చేయాల్సిన అవసరం లేదని, ప్రతి ఒక్కరూ తమకు వీలైనంతలో చిన్న అడుగుతో సమాజానికి సాయం చేయడం ప్రారంభించాలని రష్మిక పిలుపునిచ్చారు. ఇక రీల్ లైఫ్‌లోనే కాకుండా రియల్ లైఫ్‌లోనూ బాధ్యతగల పౌరురాలిగా మెలగడం పట్ల అభిమానులు, సినీ వర్గాలు ఆమెపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నాయి. ఇక మొత్తానికి చూస్తే, రష్మిక మందన్న కేవలం సినిమాలతో అలరించడమే కాకుండా 'ప్రాజెక్ట్ అన్నపూర్ణ' ద్వారా వందలాది కుటుంబాల జీవితాల్లో ఆశాజ్యోతిగా నిలిచారు. అక్టోబర్ 15న విడుదలవుతున్న 'రణబాలి' సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాలని కోరుకుంటూ, నిజ జీవితంలో జయమ్మలా ఆమె చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు మరెంతో మందికి స్ఫూర్తిగా నిలవడం ఖాయం.

EDITED, PRINTED AND OWNED BY.KOMMU RAJESH.PRINTED AT:SUNDAY PRINTING PRESS FLAT NO 363B 1ST FLOOR, MADHAVARAM NAGAR COLONY HYDERABAD TELANGANA 500072.PUBLISHED FROM.BUILDING NO 1-17-18-SVN COLONY, GUNTUR ANDHRA PRADESH 522006EDITOR, KOMMU RAJESH RNI TGTEL/26/A4369CELL 9676160442.9494034563.kommuraja@gmail.com